స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 215 :: హైదరాబాద్, గురువారము 17 - 8 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

గుల్‌బాగ్ మున్సిపల్ ఉపఎన్నిక

హైదరాబాదు, ఆగస్టు 16

గుల్‌బాగ్ మున్సిపల్ నియోజక వర్గంనుండి జరిగే ఉపఎన్నికలో నామినేషన్ పత్రాల ఫైల్ చేసిన అయిదుగురిలో ఇద్దరు ఉపసంహరించు కున్నారు. ఇప్పుడు ఇకరంగంలో మిగిలిఉన్నది. ముగ్గురుఅభ్యర్థులు ఈ నియోజక వర్గమునుండి కాంగ్రెసు అభ్యర్థిగా జయాచారి నిలబడుతున్నారు. మిగతావారు శ్రీయుతులు వెంకటేశ్వరరావుగులాల్ చంద్‌లు.

సెప్టెంబర్ 17వ తేదీ ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటలవరకు మధ్యన విరామంలేకుండా పోలింగు జరుగుతుంది.

గోవా విముక్తిపై నెహ్రూ ఛలోక్తి

న్యూఢిల్లీ ఆగస్టు 16

గోవా విముక్తం కాకముందు తాము మరణించదలవడములేదని ప్రధానినెహ్రూ చేసిన వ్యాఖ్యలకు నేడు రాజ్యసభలో హర్షధ్వానాలు చెలరేగాయి.

కమ్యూనిస్టు సభ్యుడు భూపేష్ గుప్త రాజ్యాంగ సవరణబిల్లుపైమాట్లాడుతూ ప్రధానినెహ్రూహయాంలోనే గోవా విముక్తం కావాలన్నారు. నెహ్రూ ఛలోక్తిగా గోవావిముక్తి చెందడాన్ని తాము కళ్ళచూచే వెళ్ళదలుస్తున్నానని శ్రీగుప్తకు హామీఇస్తున్నామన్నారు.

కార్పొరేషన్ల ఏకీకరణతర్వాత పరిపాలనాసామర్థ్యం హెచ్చింపు



భారత స్వాతంత్ర్య 14 వ వార్షికోత్సవం ఈనెల 15 వ తేదీన దేశవ్యాప్తంగా జరుపుకొనబడింది. భారత రాజధాని నగరం ఢిల్లీలో ప్రధానినెహ్రూ చారిత్రాత్మకమైన ఎర్రకోటవద్ద జాతీయ పతాకారోహణ అనంతరం ప్రసంగించుతున్న దృశ్యమిది.

త్వరలో రు. 30 లక్షలతో కార్పొరేషన్ భవననిర్మాణం

మేయర్‌చే మున్సిపల్ వ్యవహారాల సమీక్ష

సిటీవాటరు వర్క్సును తీసుకోవడానికి హైదరాబాదు కార్పొరేషన్ సంకల్పం

(స్వ-వి) హైదరాబాద్, ఆగస్టు 16

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కై రు. 30 లక్షల వ్యయంతో త్వరలో నూతన భవన నిర్మాణం ప్రారంభింపబడగలదని ఛీఫ్ టౌన్ ప్లానర్‌తో ఈ భవనానికై ప్లాను సిద్ధం చేయించబడుతున్నదని మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ నేడు తెలిపారు.

సికింద్రాబాదులో టౌన్‌హాల్ సికింద్రాబాదు డివిజన్ మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి తొలి చర్యలు పూర్తి చేయబడినవని రు. 6 లక్షల ఖర్చుతో కూడుకున్న ఈ స్కీము కార్పొరేషన్ ఆమోదాన్ని పొందగలదని వీరు పేర్కొన్నారు.

నేడు పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ వీరు కార్పొరేషన్ భవన నిర్మాణానికి రెండు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఒకటి బషీర్‌బాగ్‌లోని పూల్‌బాగ్ ప్రాంతాన్ని తీసుకొనడం లేదా బషీర్‌బాగ్ ప్యాలెస్ ప్రక్కనగల స్థలాన్నిగాని లేక ఆ ప్యాలెస్‌నుగాని ప్రభుత్వంనుండి తీసుకోవడం. రెండవ ప్రతిపాదన కార్యరూపం ధరించేపక్షంలో పూల్‌బాగ్‌లో స్టాఫ్ క్వార్టర్లు లేదా చౌక గృహాలు ప్రజల నిమిత్తం నిర్మించబడుతవి అని మేయర్ వివరించారు.

సిటీ వాటర్ వర్క్సునుగూడానగర కార్పొరేషన్ తీసుకోగలదని ప్రభుత్వం ఇందుకై ఒత్తిడి చేస్తున్నదని గూడా వీరు సూచించారు.

రాష్ట్ర శాసనసభకు సమీపాన పబ్లిక్ గార్డెన్స్‌కు ఎదురుగాగల ట్రాఫిక్ ఐలండుపై కీ. శే. సర్దార్ వల్లభ్‌భాయిపటేల్ విగ్రహంత్వరలో ప్రతిష్ఠింపబడుతుందని, రు. 80,800 విలువగల విగ్రహాన్ని ఒక బొంబాయి సంస్థ తయారు చేయుచున్నదని వీరు తెలియ జేశారు.

1960 ఆగస్టు 8 వ తేదీన గ్రేటర్ హైదరాబాద్ మేయర్‌గా ఎన్నుకోబడిన శ్రీదుసాజ్ త్వరలో పదవీ విరమణ చేయనున్నారు.

హైదరాబాద్ నగరంలో భిక్షుకుల గృహాన్ని ఏర్పాటుచేయుటకు గూడా నగర కార్పొరేషన్ నిర్ణయించింది. సంవత్సరమునకు కాగల రు. 36 వేల ఖర్చు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలిచ్చు గ్రాంట్లనుండి, కార్పొరేషన్ నిధుల నుండి భరించబడుతుంది. ఈవిషయమై తగు చట్టాన్ని రూపొందించాలనిప్రభుత్వాన్ని కోరుట జరిగింది"అని ఆయన తెలిపారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్లనుసంలీనంచేసివేర్పాటు చేయబడిన గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ సక్రమంగా పనిచేయుచున్నదని ఆయన వెల్లడించారు. రెండు కార్పొరేషన్ల విలీనంవల్ల సాధించదలచిన పరిపాలనా సమర్థత వ్యయంలో పొదుపు త్వరలోనే సిద్ధించగలవని శ్రీదుసాజ్ ఆశాభావం వెలిబుచ్చారు. జంటనగరాలకు వర్తించునట్టి నిబంధనలను, ఒకే విధమైన పన్ను రేటును రూపొందించు ప్రయత్నం కూడా ప్రారంభమైనదని ఆయన తెలిపారు.

1961-62లో హైదరాబాద్ డివిజన్‌నుండిరు. 12169952 సికింద్రాబాద్ డివిజన్‌నుండి రు. 8882681 ఆదాయం ఉండగలదని అంచనా వేయబడిందని 1961-62లో వ్యయం హైదరాబాద్ డివిజన్‌పై రు. 12889051 సికింద్రాబాద్ డివిజన్‌పై రు. 8882681 ఉండగలదని అంచనా బడుతున్నదని ఈ ఆదాయ వ్యయాలలో క్రొత్తపన్నులు ఏవీలేవని మేయర్ సూచించారు. కార్పొరేషన్ ఆదాయం క్రమంగా పెరుగుతున్నదని అదేవిధంగా పౌర సౌకర్యాల హెచ్చింపునకై ఖర్చుపెంచబడుతున్నదని అన్నారు. ఇంకా ఈ దిగువ వివరాలు తెలిపారు:—

1961-62లో హైదరాబాదు డివిజన్‌లో రోడ్లు మురికి కాలువలు మూత్రశాలలుమరుగుదొడ్లు పార్కులు ప్లేగ్రౌండ్లువీధిదీపాలకైరు. 8520700 ప్రత్యేకించబడినవి. ఇదే విధంగా సికింద్రాబాద్ డివిజన్‌కై రు. 744442 వ్యత్యేకించబడినవి. హుసేన్‌సాగర్ చెరువుకట్టకింద గల స్థలం గృహాల నిర్మాణానికి పనికివచ్చేది కానందున నెక్లెస్ పార్కును ఏర్పాటు చేయడానికి ఇవ్వించవలసినదిగా కార్పొరేషన్ రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. ఢిల్లీ, బొంబాయి, కలకత్తా,మద్రాస్ అహ్మదాబాదు కాన్పూర్‌లకు వలెనే హైదరాబాదు కార్పొరేషన్‌కు మురికివేటల నిర్మూలనకు కేంద్రప్రభుత్వము ఇచ్చే సబ్సిడీని హెచ్చింపవలేనందుకు కృషి జరుగుతున్నది. మన నగరంలో ఉన్న కొన్ని మురికివేటలు మనుష్య నివాసానికే ఏమాత్రం అర్హమైనవి కావు. ఐతే మురికివేటల నిర్మూలన ఆ ప్రాంతాలకు పౌర సౌకర్యాలను విస్తరించడం అంత సులభ సాధ్యమైన పని కాదు.

ఆహార కల్తీ నిరోధ చట్టం క్రింద హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ శాశ్వతాధికముగా రు. 84వేలు అలాట్ చేసింది. ఆహార పదార్థాలను కల్తీచేసి విక్రయించే వారిపై తగు చర్యలుతీసుకోబడుతున్నాయి. మౌలాలీలో కుష్ఠురోగులకయి ఒక గృహాన్ని నిర్మించుటకు కార్పొరేషన్ ప్రయత్నిస్తున్నది. అక్కడ 250 మంది కుష్ఠురోగులకు ఆశ్రయం కల్పించ బడుతుంది. దీని నిర్వహణకయి రు. 90 వేలు అవసరమవుతాయి. రాష్ట్రప్రభుత్వం నగర కార్పొరేషన్ దీనిని నడుపగలవు

మున్సిపల్ వ్యవహారాలలో ప్రజలకు తోడ్పడేందుకు ఎంక్వయిరీ సెక్షన్ తెరువబడి ప్రజాభిమానాన్ని చూరగొంటున్నది. ఇందువల్లకార్పొరేషన్ పనిచేయడంలో చురుకుదనం పెరిగింది.

తారాసింగ్ దీక్షపై లోకసభలో చర్చకు ప్రతిపక్షం ప్రయత్నాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16

పంజాబీ సూబాను కోరుతూ తారాసింగ్ ప్రారంభించిన ప్రాయోపవేశాన్ని గురించి దానిపట్ల ప్రభుత్వ విధానాన్ని గురించి నేడు లోకసభలో చర్చ జరిపించడానికి ప్రతిపక్ష సభ్యులు చాలా ప్రయత్నించారు. ఈ అంశంపై తేలిన ఒక విరామ తీర్మానాన్ని స్పీకర్ ప్రోసిడేసిన విమ్మట దాన్ని తిరిగి పరిశీలనకు పెట్టించాలని కమ్యూనిస్టు సభ్యులు చేసిన ప్రయత్నం విఫలమైంది.

కమ్యూనిస్టువర్గ ఉప నాయకుడు శ్రీ ఎ. శే. గోపాలన్ విరామ తీర్మానానికి నోటీసునిస్తూ పంజాబీ సూబా విషయంలోను భాషా రాష్ట్రాల విషయంలోను కేంద్ర ప్రభుత్వ వైఖరిపై నూతన ప్రకటనను కోరారు.

తాను విరామ తీర్మానాన్ని యీ వరకే ప్రోసిడేశానని వ్యక్తి ఎంతటి గొప్పవాడైనా ఆయన సభా నిర్ణయాల్ని మార్పించడానికి బలవంతపు చర్యలకు పూనుకుంటే గడించేదిలేదని అవేకసార్లు పేర్కొని ఉన్నానని స్పీకర్ అన్నారు. మునుపటి రాష్ట్రాల నిర్మాణానికి పార్లమెంటు నిర్ణయించి ఉంది. ఈ విషయంలో వెనుకటి నిర్ణయాల్ని మార్చాలనుకుంటే విరామ తీర్మానాలు పద్ధతికాదు. రాజ్యాంగ సవరణకు ఎవరైనా బిల్లు తేవచ్చునని స్పీకర్ అన్నారు.

ప్రొ: హీరేన్ ముఖర్జీ (కమ్యూ) దేశసమగ్రతారక్షణలకుభంగంవాటిల్లే పరిస్థితి కనపడుతున్నందున ఆ విషయం చర్చకు తీసుకోబడాలని కోరుతున్నానన్నారు. ప్రత్రికలకు నెహ్రూ విడుదల చేసిన లేఖలొక విధంగాను సంత్ ఫతేసింగ్ విడుదల చేసిన విమరొ రకంగాను ఉన్నాయని ఆయన ప్రస్తావించారు.

శ్రీ మహావీర్ త్యాగి (కాం) మాట్లాడుతూ యీ అవకాశాన్ని పార్టీ ప్రచారానికి వినియోగించుకోరాదని ప్రస్తుతాంశం ఎంత ప్రధానమైనదైనప్పటికీ ప్రభుత్వానికిప్రమేయమేమీలేదనీ యిది విరామ తీర్మాన రూపంలో ఉన్నప్పటికీ ప్రభుత్వంపై అభిశంసనమే అవుతుందనీ కాబట్టి యిది విరామ తీర్మానాంశం కాదనీ అన్నారు.

శ్రీ గోపాలన్ మాట్లాడుతూ బొంబాయి విషయంలో రాష్ట్రాల పునర్నిర్మాణపు చట్టం మార్చబడిందనీ పంజాబ్ విషయంలో భాషారాష్ట్రాల సిద్ధాంతం అమలు కాలేదు కాబట్టి తీవ్ర పరిస్థితి ఏర్పడిందనీ అన్నారు.

ఇటీవలనే అమృత్‌సర్ లోమాస్టర్ తారాసింగ్‌ను కలిసివచ్చిన పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా యీ అంశం తప్పక చర్చించాల్సిందే నన్నారు. ఇందులో ప్రభుత్వాభిశంసన మేమీ లేదన్నారు.

తారాసింగ్ ప్రాయోపవేశం ప్రారంభం

ఢిల్లీ ఆర్యసమాజ మందిరంలో స్వామీ రామేశ్వరానంద ప్రతికూల ప్రాయోపవేశం కూడ

అమృతసర్, ఆగస్టు 16

స్వర్ణదేవాలయంలోని మంజీ సాహెబ్ గురు ద్వారా వద్ద అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ పంజాబీసూబా నిమిత్తం నిన్న ఉదయం ఆమరణ నిరశనదీక్ష ప్రారంభించారు.

దీన్ని వ్యతిరేకిస్తూ పాత ఢిల్లీలోని ఆర్యసమాజ మందిరము వద్ద పంజాబీ హిందీ రక్షాసమితి అధ్యక్షుడు స్వామీ రామేశ్వరానంద కూడా నేటి ఉదయం ప్రాయోపవేశం ప్రారంభించారు.

నిన్న ఉదయం తారాసింగ్ (76 సంవత్సరాలవయస్సు) తనప్రాయోపవేశాన్ని ప్రారంభిస్తూ పంజాబీ సూబాడిమాండు తీరేవరకూ తాను మంచినీరు తప్ప మరేమీ ముట్టనని 40 వేల మంది ముందు ప్రకటించారు.

స్వామీ రామేశ్వరానంద కూడా యీ ఉదయం రెండు వేల మంది హాజరైన సమావేశం ముందు యజుర్వేద గానం సాగుతుండగా మరికొందరు పవ్వాసులు యజ్ఞంచేస్తుండగాతన ప్రాయోపవేశాన్ని ప్రారంభించారు; తానుకూడా నీరుతప్ప మరేమీ ముట్టబోనని శపథం చేశారు. మహర్షిదయానందుల చిత్రం నేపథ్యంలో ఉండగా ఏర్పాటుయిన ఉన్నత వేదికమీది కెక్కి స్వామీ రామేశ్వరానంద ప్రాయోపవేశం ప్రారంభించేముందుతానుకూడా యజ్ఞంలో పాల్గొన్నారు. పంజాబును ఇంకా విభజించడానికి ఉద్దేశించిన తారాసింగ్ ప్రాయోపవేశానికి నిరసనగా — ప్రతికూలముగా — యీయన తన ప్రాయోపవేశం మొదలుపెట్టారు. ఢిల్లీ భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ బాలరాజ మధోక్ (ఎం. పి), యు. పి. ఆర్యసమాజాధ్యక్షుడు శ్రీ ప్రకాశవీర శాస్త్రి (ఎం. పి) మరికొందరు ప్రముఖులు స్వామీరామేశ్వరానందను ప్రశంసిస్తూ ఆయన ఆశయ సిద్ధిని కోరుతూ ఉపన్యసించారు. తన ప్రాయోపవేశం ఒక వ్యక్తికి గాని ఒక వర్గానికి గాని వ్యతిరేకించుతూ ఉద్దేశించినది కాదనీ తారాసింగ్ మనస్తత్వానికిమాత్రమే వ్యతిరేకంగా ఇదిప్రారంభిస్తున్నాననీ స్వామీజీప్రకటనచేశారు. పంజాబీ సూబాయేర్పడితే ఆ రాష్ట్రములో హిందువులు మనగలగడము అసాధ్యం కాగలదని ఆయనఅన్నారు. తాను మరణించినాగాని తనను బలవంతాన ఆర్యసమాజ మందిరంనుండి తొలగించినా గాని తన తరువాత ఆనంద భిక్షుజీ ప్రాయోపవేశం ప్రారంభిస్తారని కూడా స్వామీ రామేశ్వరానంద ప్రకటించారు.

మాస్టర్ తారాసింగ్ కూడా నిన్న ఉదయం ప్రాయోపవేశంప్రారంభించేముందు మంజీసాహెబ్ గురు ద్వారా పూజారి నుండి పిండి, నెయ్యి, పంచదార కలిపిచేసే "కర ప్రసాద్" తీసుకుంటూ "ఇదే నాఆఖరు ఆహారం కావచ్చు" అన్నారు. తారాసింగ్ ప్రాయోపవేశం మొదలైన విమ్మట అకాలీ కార్యవర్గం గంటపేపు రహస్య సమావేశం జరిపింది.

తరువాత అకాలీదళ కార్యకారిణి కార్యదర్శుడు సంత్‌ఫతేసింగ్ పంజాబులో హిందు సిక్కు సమైక్యతను పరిరక్షించాలంటూ ఒక విజ్ఞప్తి చేశారు. విమ్మట ఆయన తారాసింగ్‌ను కలిసి చాలా సేపు మాట్లాడారు.

పంజాబ్‌లో శాంతి భద్రతల రక్షణకు అన్ని చర్యలూ గైకొనబడగలవని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగు కైరాన్ ఒక ప్రకటన చేశారు.

నిరాయుధీకరణను సాధించండని అగ్రరాజ్యాలకు నెహ్రూవిజ్ఞప్తి

పశ్చిమబెర్లిన్‌కు మార్గావరోధంజరగరాదని లోకసభలో ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16

అంతర్జాతీయ పరిస్థితి చాల తీవ్రస్థాయిలో ఉందనీ అణ్వస్త్ర ప్రయోగాలు, నిరాయుధీకరణ సమస్యలపై ఒక ఒప్పందానికి రావలసిందిగా అగ్రరాజ్యాలకు విజ్ఞప్తిచేస్తున్నాననీ ప్రస్తుతపరిస్థితి ప్రకారంఅయితే నిరాయుధీకరణ కలలోమాటగా కనిపిస్తున్నదనీ నేడు ప్రధాని శ్రీనెహ్రూ లోకసభలో విదేశాంగవ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూఅన్నారు.

బెర్లిన్ సమస్యను ప్రధానినెహ్రూ ప్రస్తావించి పశ్చిమ బెర్లిన్‌లోకి ప్రవేశానికి ఇతర రాకపోకలకు సంపూర్ణమైన సౌకర్యాలు ఉండాలన్నది అందరూ అంగీకరించిన విషయమేనని తామభావిస్తున్నాననీ కృశ్చేవ్ కూడా యీ అంశాన్నిపూర్తిగాగుర్తించాడనే అనుకుంటున్నాననీ ఏయే చర్యలు ఎవరెవరు తీసుకున్నప్పటికీ మరేసంఘటన జరిగినప్పటికీ పశ్చిమబెర్లిన్ చేరుకొడానికిమార్గావరోధంమాత్రం ఉండదని స్పష్టపరచబడాలనీ వివరించారు.

పశ్చిమ జర్మనీ-తూర్పుజర్మనీ ప్రజలు పరస్పరం రాకపోకలు ఎక్కువ చేసుకోడానికి అనుమతింపబడాలనీ అందువలన జర్మనీ ఏకీకరణకు తగు మనస్తత్వం వాతావరణం ప్రజలలో ఏర్పడుతుందనీ ఏకీకరణ జరిగేట్లయితే అది ఎంతగానోతోడ్పడగలదనికూడా ప్రధాని నెహ్రూ అభిప్రాయం వెల్లడించారు.

జర్మనీలో మళ్ళీ సైనికశక్తి విజృంభించే ప్రమాదం ఉంటుందని అదితిరిగి దురాక్రమణతత్వం ప్రబలే దేశంగా మారగలదనీ రష్యా యితర తూర్పు ఐరోపా రాజ్యాలూ భయపడుతూ ఉన్నాయి. ఈభయానికి చారిత్రకంగా కొంతహేతువులేకపోలేదు. ఈభయాందోళనల్ని తొలగించడానికి మరో మార్గం తగినంతగా నిరాయుధీకరణను సాధించడం అని ప్రధాని నెహ్రూ అన్నారు. ఈ భయాలూ, ఈ తీవ్రాందోళనలూ తొలగకుండా ఐక్యజర్మనీని రూపొందించడం అసాధ్యంఅనికూడా ఆయన అన్నారు.

తన ప్రసంగంలో ప్రధాని నెహ్రూ లావోస్ వ్యవహారం కూడా ప్రస్తావించారు. లావోస్‌లో పని మందకొడిగా సాగుతున్నప్పటికీ కొంతప్రగతి లేకపోలేదు. లావోస్ ప్రభుత్వం, లావోస్ ప్రజలు సహృద్భావ పూర్వకముగా సహకరించితే లావోస్ అంతర్జాతీయ కమిషన్ ప్రధానమయిన ప్రయోజనకరమయిన సేవచేసే అవకాశంఉందని ఇండియా భావిస్తున్నది అని శ్రీ నెహ్రూ తెలిపారు.

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వానికి భారతప్రభుత్వం న్యాయపూర్వకమయిన పరిగణనను అభింపజేయవచ్చునని కూడా ఆయన పేర్కొన్నారు. అల్జీరియాకు స్వాతంత్ర్యం అభింపజేయడానికి ఇక ఏవిధంగాను తోడ్పడలేమనుకున్నాడు, యితర పరిస్థితులు ఏర్పడినప్పుడు ఇండియా ఆ చర్య గయికొంటుందని ఆయన తెలిపారు.

అంగోలాలో పోర్చుగీసు దౌర్జన్యకాండను భారతప్రధాని నిరసించారు. పోర్చుగల్‌ను ప్రోత్సహిస్తూ నాటో సహాయపడడం మానకపోతే అందువల్ల నాటోకు ప్రతిష్ఠ చేకూరదు. నాటోయే ప్రపంచంలోని స్వతంత్ర దేశాల ప్రయోజనాలకోసం పని చేసే సంస్థఅయి, పోర్చుగల్ ప్రభుత్వమే స్వాతంత్ర్య ప్రోత్సాహకం అయినట్లయితే భగవంతుడు ఆ స్వాతంత్ర్య ప్రోత్సాహక ప్రభుత్వానికే సాయపడగలడు అనికూడా శ్రీ నెహ్రూ అన్నారు.

(చివరపేజీ చూడుడు)

గోవాపై భారత ప్రభుత్వ విధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

గోవా విముక్తికై భారత ప్రభుత్వం తీసుకొనే చర్యబు పూర్తి అయినాయని భావించరాదని అవసరాన్ని బట్టి పరిస్థితులు సమీక్షించుకో బడుతాయని అవసరమైనచో భారత సైన్యం ఉపయోగించబడే అవకాశం లేకపోలేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్య సభలో రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ తెలిపారు.

శ్రీమతి సిరిమావో బండారు నాయకే

కొలంబో, ఆగస్టు 16

సెప్టెంబర్ 1 న బెల్‌గ్రేడ్‌లో జరిగే తటస్థరాజ్యాల సమావేశంలో సిలోన్ ప్రధాన మంత్రిణిశ్రీమతి సిరిమావోబండారు నాయకేపాల్గొంటారు.

అవసరమైతే గోవాపట్ల ఇండియావిధానంలో మార్పు

విరామ తీర్మానాలకు జవాబిస్తూ ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16

అవసరమనితోస్తే అభిలషణీయంగా భావించబడినప్పుడు ఇంకా పోర్చుగీసు పాలనలోనున్న భారత భూభాగాలు గోవా మున్నగు వాటిపట్ల అనుసరిస్తున్న విధానాన్ని భారత ప్రభుత్వం మార్చుకొంటుందని నేడు ప్రధాని నెహ్రూ లోకసభలో ప్రకటించారు.

శ్రీ హేంబారువా (పి ఎస్.పి), శ్రీ బ్రిజ్‌రాజ్‌సింగ్ (సోషలిస్టు)లు తెచ్చిన విరామ తీర్మానాలపైమాట్లాడుతూ శ్రీ నెహ్రూ యీ ప్రకటన చేశారు.

గోవాలోని పోర్చుగీసు అధికారుల అమానుషత్వానికి గురైఈస్టియోవీగాస్ అను గోవా జాతీయ నాయకుడు జైల్లో మరణించిన ఉదంతంపై యీ విరామ తీర్మానం తేబడింది. సోమవారంనాడు డిప్యూటీ హోం మంత్రిణి శ్రీమతి వయొలెట్ ఆల్వా కాబించిన ప్రకటన కూడా యీ విరామ తీర్మానాల్లో ప్రస్తావించబడింది. (శ్రీమతి ఆల్వా ప్రకటనవేరేఇవ్వబడింది—సం॥)

గోవా జైలులోని పరిస్థితుల్ని గురించిన వివరాలతో నివేదిక పంపించాలని బొంబాయి ప్రభుత్వాన్ని కేంద్రం అడిగిందనీ ఆ నివేదిక కోసం ఎదురు చూస్తున్నామనీ శ్రీ నెహ్రూ అన్నారు. ప్రకటింపబడిన సంఘటనలే నిజమైతే చాలా విస్మయకరమేకాక సిగ్గుచేటని కూడా ఆయన అన్నారు. నివరాలు తెలిసిన విమ్మట అవసరమని తోస్తే గోవాపట్ల ఇండియా విధానాన్ని ప్రభుత్వం మార్చగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

నెహ్రూ ప్రసంగానంతరం విరామ తీర్మానాలు ప్రోసిడేయబడ్డాయి.

రాష్ట్రపతి ఆరోగ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

రాష్ట్రపతి ఆరోగ్యస్థితి బాగానే ఉన్నదనివిశ్వాంతితిసుకుంటున్నారని రాష్ట్రపతి భవనప్రతినిధిఒకరుతెలిపారు

డా॥ రాజేంద్రప్రసాద్ ఆరోగ్యం గమనార్హంగా అభివృద్ధి చెందినందున తడవ తడవకు వారి ఆరోగ్యాన్ని గూర్చి ప్రకటనలు చేయబడడము అనవసరముగా భావింపబడుతున్నది

స్వాతంత్ర్య దినోత్సవ బహుమతులు

5 గురు విద్వాంసులకు సత్కారం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

నలుగురు సంస్కృత విద్వాంసులకు ఒక పర్షియన్ భాషా విద్వాంసునికి, రాష్ట్రపతి గౌరవ సూచకమైన పత్రాలను బహూకరించారు.

ఆ విద్వాంసుల పేర్లు:- శ్రీ హరిదాస్ సిద్ధాంత-వాగీశ్, శ్రీ కాళ్లెం గోడ్ పి గోపాలన్ నాయర్, శ్రీ దత్త వామన్ పాట్ దార్, పండిత సుఖలాల్జీ సంఘాలి, డాక్టర్ అబ్దుస్ సత్తార్ సిద్దికీ.

సంస్కృతం, అరబ్బీ, పర్షియన్ భాషలలో నిష్ణాతులైన పండితులనూ, ఆ భాషలనూ ప్రోత్సహించడానికి యీ పథకం 1958లో అమలులో పెట్టారు, సనద్, దుశ్శాలువలతో పాటు ఒక్కొక్క విద్వాంసునికి జీవిత పర్యంతం సాలుకు రు. 1500 లు గాంటు ఇస్తారు.

పోలీస్ కాల్పుల్లో 8 మందికి గాయాలు

ఉత్తరపాట్నాలో జరిగిన ఒక సంఘటన

పాట్నా, ఆగస్టు 16

సోన్‌పూర్‌లో రైల్వే మెజిస్ట్రేటు ఇంటిపై దాడాపు ఆరువేల విద్యార్థులు దాడిచేయ ప్రయత్నించగా పోలీసు జరిపిన కాల్పులలో ఎనిమిది మంది గాయపడినారు.

పి. అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా యీ అంశం తప్పక చర్చించాల్సిందే నన్నారు. ఇందులో ప్రభుత్వాభిశంసన మేమీ లేదన్నారు.

నిన్న జరిగిన ఈ సంఘటనలో పది మంది పోలీసులకు గూడా గాయాలు తగిలినవి. రైలులో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని పట్టుకొనగా అందులో కొందరు విద్యార్థులు ఉన్నారని వారిని విడువనందున విద్యార్థులంతా ప్రోగయి రైల్వే మెజిస్ట్రేట్ బంగ్లాపై దాడి చేయ సమకట్టారని చెప్పబడుతున్నది. పోలీసులు విద్యార్థులను చెదరిపొమ్మని హెచ్చరించినా వినకనందున ఈ కాల్పులు జరుపబడినవి.

ANDHRA MATRIC, MARCH, 1962

(EXEMPTION FEE LAST DATE FAST APPROACHING)

Candidates who have studied upto 8 th Class or so and intend taking the Matriculation Examination of the Andhra University in March, 1962, are hereby advised to note that the last date for forwarding of exemption forms and fees is fast approaching. They should, in view of this fact, get themselves enrolled in this College on or before 18th August to avoid disappointment.

Our classes for the Andhra Matric course are running in full swing. We have in fact started 11 sections for students belonging to the regular category in ENGLISH, TELUGU, HINDI and URDU MEDIA. The 12th section is scheduled to commence from 18-8-1961.

We have SEPARATE CLASSES FOR LADIES in the afternoon. Theso classes are conducted exclusively for lady students by lady tutors.

POSTAL TUITION AND AFFILIATION is yet another special feature of this College. Candidates residing in Districts and remote villages (where no facilities for education exist) receive systematic coaching and assistance through post. Notes are prepared by experienced lecturers under expert guidance. Further particulars may please be had from this Office.

Mrs. Grace George.
B. Sc., B. T. Dip. Ed., M. A.,
[London],
Director of Studies.

Ali Mohd. Alladin,
M.A., [Edin],
Principal.

People's Tutorial College
Gunfoundry Road, HYDERABAD.

కమ్యూనిస్టు చైనా రేడియో ప్రసారాల మీటర్లు

రాజ్యసభలో కేస్కార్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16

చైనీస్ అధికారులు రేడియో ప్రసారాలకు వుపయోగించే కొన్ని మీటర్లు మన మీటర్లకు దగ్గరగానూ లేక ఒకే రకంగానూ వున్నాయి, అయితే వారు వుపయోగించే ట్రాన్స్ మీటర్లు టిబెట్‌లో వున్నాయో, చైనాలో వున్నాయో చెప్పజాలను. కమ్యూనిస్టు చైనాకు అంతర్జాతీయ టెలి కమ్యూనికేషన్సు యూనియనులో సభ్యత్వము లేనందున, ఆ యూనియను కేటాయించే మీటర్లకు కట్టుబడి వుండనవసరము లేదు. 1958 డిసెంబర్ నుంచి 1960 జనవరి వరకూ మూడు మీటర్లను గురించి కమ్యూనిస్టు చైనాకు తెలియజేశాము. కాని అంతరాయాన్ని తొలగించడానికి కమ్యూనిస్టు చైనా అంగీకరించలేదు.

కేంద్ర సమాచార రేడియో మంత్రి డా॥ బి. వి. కేస్కార్ యీవాళ రాజ్యసభలో శ్రీ పి. ఎస్. రాజభోజ్ ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానములో పై సమాచారాన్ని తెలియజేశారు.

సినిమా ఉద్యోగుల పరిస్థితి పరిశీలన సంఘం

హైదరాబాద్, ఆగస్టు 16

రాష్ట్రంలోని సినిమా ఉద్యోగాల పరిస్థితిని పరిశీలించి, వాటికి కనీస వేతనాలను స్థిరపరచే విషయంలో ప్రభుత్వానికి సలహా ఇచ్చే నిమిత్తం నియమించబడిన సంఘానికి అధ్యక్షుడుగా వున్న సమాచార, పౌరసంబంధముల శాఖ డైరెక్టరు తన అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు. ఆయన రాజీనామాను ప్రభుత్వం ఆమోదించి ఆయన స్థానంలో ఆర్థిక గణాంకముల శాఖ డైరెక్టరును యీ సంఘం అధ్యక్షుడుగా నియమించింది.

వైద్యశాఖలోని గొప్ప వ్యక్తి

డాక్టర్ రూప్‌కరన్

(గుల్జార్ హౌస్ - హైదరాబాద్)

వ్రాయుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్‌గారితో నాకు ప్రథమ పరిచయము లోనే నాకు చాల సంతోషముకలిగినది. ఇట్టివ్యక్తితో పరిచయ భాగ్యము (రెఫ్రిక్షన్) నేత్ర పరీక్షా నిపుణత్వములో అమోఘ శక్తి కలవారు ఒకరి ద్వారా నేనుకూడ వీరివద్ద దృష్టి బాగుచేయించుకొను అవకాశము కలిగినది. డాక్టర్ లుఖ్మాన్‌గారు నా కంటిపరీక్ష చేసి ఒక అద్దములోడు ఎన్నికచేసిరి. వీటిని నేను వాడుచున్నాను. కండ్లు బరువేశాని, కష్టమే శాని యేమాత్రము లేదు. మనకు యేమాత్రంలేక శుభ్రముగా, తెలుతురుగా, సౌఖ్యదాయకముగా నున్నది. కావున ఎల్లరకు వాసలహా యేమనగా డాక్టర్ లుఖ్మాన్‌గారి సేవలందితే మాముకూడ లాభం పొందగలరు. వీరి సేవ మనకు చాల లాభదాయకము. వీరు విజయవంతమైన జీవితముతో చిరకాలము ఉండవలెనని ప్రార్థిస్తున్నాను.

(సం) ఎస్. రూప్‌కరన్

తేది; 22-1-60.

మీరుకూడ మీ నేత్ర పరీక్ష కొరకు రాష్ట్రపు ప్రఖ్యాత అనుభవ నేత్ర పరీక్షకులు డాక్టర్ లుఖ్మాన్‌గారి సేవలందుడు.

ప్రకటన

ముషీరాబాద్ నివాసి అహమద్ అబ్దుల్ ముక్తాదర్ గారికి జమిస్తాన్‌పూర్ మొరంగడ్డలోగల ఇంటి నెం. A-17-844 కొనుటకు నిశ్చయించుకున్నాము.

కావున ఎవరికైన ఆక్షేపణలు వున్నయెడల 4 రోజులలోపు దిగువ అడ్రసుకు తెలుపగలరు తదుపరి పైకం చెల్లించి రిజిష్టరీ చేయించుకోగలను.

ఇట్లు

పి. ఆర్. యశోదాబాయ్

హౌస్. నెం- 1-15-529,

బాకారం, హైదరాబాద్.

2 వ వారము

నేడు సా॥ 2.30 గం॥

ప్రత్యేక మ్యాటినీ.

దేవదాస్

(తెలుగు)

తా: సావిత్రి, నాగేశ్వరరావు.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్.

క్లప సం॥ శ్రావణ శు॥ షష్ఠి
తె. 4-9 చిత్త వ. 8-12
రా. వ. 9-6 మొ: 10-47 వరకు
(శాలివాహన శకము: 26-5-1883)
17-8-1961 గురువారము

"భక్తి గలవు నాకుఁ బ్రజ్ఞాన ఘనుఁడ వట్ల వుట నీవు యోగ్యుఁడవు కుమార సదుపదేశమునకు సమవధానుండవై వినుము నాదు వాక్య వృత్తి తెలుఁగు."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

17 ఆగస్టు 1961

గురువారము

ముఖ్య మంత్రుల సమావేశము

గడచిన వారము క్రొత్త ఢిల్లీలో జరిగిన ముఖ్య మంత్రుల సమావేశములో తీసికొనిన నిర్ణయాలు పత్రికలలో ప్రకటితమైనవి. ఈ సమావేశములో దేశ సమైక్యతకు అత్యంత ప్రాముఖ్యము నిచ్చుట జరిగినది. ప్రస్తుతము మన దేశ పరిస్థితులలో అన్నిటికన్న ప్రధానమైన సమస్య దేశ సమైక్యతయై యున్నది. గడచిన కొన్ని సంవత్సరాలలో భాషాదురభిమానాలు, ప్రాంతీయ దురభిమానాలు పెచ్చు పెరిగి జాతీయైక్యతకు హానికరమైన పరిణామాలను కలుగజేసినవి. అందుచేత దేశములోని వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఒకచోట సమావేశమైనప్పుడు విచ్ఛిన్నకర శక్తులను నిగ్రహించుటను గూర్చి ఆలోచించవలసిన ఆవశ్యకత సహజముగా కలుగుచున్నది. ఈ సమావేశము పూర్తియైన తరువాత ఒక అధికార ప్రకటన గావించబడినది. ఈ ప్రకటన పత్రికలలో ప్రకటితమైనది. ఇందులోని విషయాలు మిక్కిలి సమంజసమై యున్నవి.

గడచిన కొన్ని సంవత్సరాలలో మనదేశమున జరిగిన సంఘటనలను గమనించినప్పుడు, భాషా దురభిమానము యెటువంటి అరిష్టములకైనను కారణభూతము కాగల ప్రమాదము కనుపించుచున్నది. మన దేశములోని రాష్ట్రాలు అన్నియును యించుమించుగా భాషా ప్రయుక్త రాష్ట్రాలై యున్నవి. కాని ప్రతి రాష్ట్రములోను అధిక సంఖ్యాకులకన్న భిన్నమైన భాషలను మాట్లాడు అల్ప సంఖ్యాకులు తగినంత మంది కలరు. విద్యా వైజ్ఞానిక రంగాలలోను, ప్రభుత్వ వ్యవహారాలలోను యీ అల్ప సంఖ్యాకులకు అవసరమైన సదుపాయాలను కల్పించవలసి యుండును. ముఖ్యముగా ప్రాథమిక విద్య మాతృ భాషలో బోధించు సదుపాయము ప్రతివారికిని లభించవలసి యుండును. మాధ్యమిక దశలో తగినంత మంది విద్యార్థులు ఉన్నప్పుడు, వారికి వారి మాతృభాషలో విద్యా బోధన సౌకర్యము కల్పించవలసి యుండును. నూటికి యిరువది కన్న యెక్కువ సంఖ్యలో అల్ప సంఖ్యాకులు ఒక పట్టణమున నివసించునప్పుడు వారి భాషకు పరిపాలనలో విశేషించి స్థానిక స్వపరిపాలనా సంఘాలలో తగు స్థానము నీయవలసి యుండును నూటికి పదునైదు నుండి యిరువది వరకు అల్ప సంఖ్యాకులు నివసించుచున్న ప్రాంతాలలో ప్రభుత్వ పత్ర వ్యవహారాలలో వారికి అవసరమైన సదుపాయాలను గావించవలసి యుండును. రాష్ట్రాల పునర్విభజన సంఘమునికి వేదికలో యీ విషయమై కొన్ని సిద్ధాంతాలు చేయబడినవి. అల్ప సంఖ్యాక భాషా వర్గాల కమిషనర్ నివేదికలో యీ సిద్ధాంతాలదృష్ట్యా కొన్ని సూచనలు చేయబడినవి. దక్షిణ రాష్ట్రాల సంఘము యీ విషయాలను సమగ్రముగా పరిశీలించి, అల్ప సంఖ్యాక భాషా వర్గాల వారికి యీయవలసిన సదుపాయాలను గూర్చి న్యాయమైన నిర్ణయాలను గావించినది. ఈ నిర్ణయాలను ముఖ్య మంత్రుల సమావేశము ఆమోదించి అమలు పరచుటకు నిశ్చయించినది. ఈ సందర్భమున అల్ప సంఖ్యాక భాషా వర్గాల వారికి కావలసిన సదుపాయాలను కల్పించుట యెంత అవసరమో, అధిక సంఖ్యాకుల అభివృద్ధికి నిరోధకము కాకుండునట్లుగా అల్ప సంఖ్యాకులు వ్యవహరించుట గూడ అంతే అవసరమని మనము గుర్తించవలసి యుండును.

హిందీ యింగ్లీషు భాషల విషయమై కూడ యీ సమావేశములో సమంజసమైన నిర్ణయాలు గావించబడినవి. ఇంకను కొంత కాలము ఇంగ్లీషు భాష అధికార భాషగా నుండవలసిన ఆవశ్యకతను యీ సమావేశము గుర్తించి ఉద్ఘాటించినది. హిందీ కొంతకాలము తరువాత అధికారభాష యైన పిమ్మట గూడ కొన్ని సంవత్సరాల వరకు హిందీతో సమానముగా ఇంగ్లీషును ప్రభుత్వ వ్యవహారాలలో ఉపయోగించవలసిన ఆవశ్యకత గలదని యీ సమావేశములో నిర్ణయించబడినది. విశ్వ విద్యాలయా లన్నింటియందును ఒకే భాషలో బోధన జరుగవలెననియు, ఇంగ్లీషు భాషను కొంతకాలము వరకు అన్ని విశ్వ విద్యాలయాలలోను బోధనా భాషగా అంగీకరించి, పొడిగించుటతప్పదనియు, కొంత కాలము తరువాత హిందీ ఉన్నత భాషా బోధనకు ఉపయోగించినప్పుడు గూడ ఇంగ్లీషుకు ఉన్నత విద్యా దశలో అనివార్యమైన స్థానము ఉండవలసియుండుననియు, సాంకేతిక వైజ్ఞానిక రంగాలలో అంతర్జాతీయ పదజాలమును ఉపయోగించవలెననియు యీ సమావేశములో నిర్ణయించబడినది. ఇంతకు ముందు హిందీ, ప్రాంతీయ భాషలు మరియు ఇంగ్లీషును గూర్చి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పార్లమెంటులో గావించిన ప్రకటనకును, తరువాత అందుకు అనుగుణముగా రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తరువుకును యీనిర్ణయాలు అనుగుణముగా నున్నవి. ఈ విధముగా భాషా విషయమై ముఖ్య మంత్రుల సమావేశము గావించిన నిర్ణయాలు న్యాయమైనవి; సర్వ విధాల సమంజసమైనవి.

ఆగస్టు 15 న తూప్రాన్‌లో మద్యపానం బంద్

తూప్రాన్, ఆగస్టు 16

ఇచటికి 25 మైళ్ళ దూరములో గల తూప్రాన్‌లో స్వాతంత్ర్యదినం నాడు గీత పారిశ్రామికుల సంఘ ప్రయత్నముచే మద్యమునమ్ము దుకాణాలన్నీ మూయబడినవి. మద్యపానమునకు బానిసలయిన వారందరూ మత్తుపదార్థాలను సేవించకుండ ఆరోజు స్వాతంత్ర్యోత్సవంలో పాల్గొన్నారు

లక్సెట్టిపేట అభివృద్ధి సమితి కార్యకలాపాలు

ఆదిలాబాద్, ఆగస్టు 16

1958 ఏప్రిల్‌లో ప్రారంభింపబడిన లక్సెట్టిపేట బ్లాకు, ఆదిలాబాదు జిల్లాలో మొట్టమొదట తెరచిన బ్లాకుల్లో ఒకటి, ఈజిల్లాలోపరిపాలనా వికేంద్రీకరణ విధానాన్ని యీ బ్లాకులోనే తొలితొలుత ప్రయోగాత్మకముగా అమలు పరిచారు 1958 జులై 1వ తేదినుండి 1959 అక్టోబరు ఆరువరకు అడ్‌హాక్ పంచాయతీ సమితులుగా పనిచేసిన రాష్ట్రములోని 20 బ్లాకులలో ఇది ఒకటి. ఈకాలంలో సేద్యభూమికి నీటి పారుదల సౌకర్యాలు కల్పించుటములో యీబ్లాకు చాలా ముందంజవేసింది ప్రతి గ్రామంలోనూ పాఠశాలను తెరవడము, సహకార ఉద్యమాన్ని వ్యాపింపచేయడముకూడా జరిగింది. యీ బ్లాకులో మొత్తము 131 గ్రామాలు ఉన్నవి. 54 గ్రామపంచాయతీలు పనిచేస్తున్నవి. 1961 ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఇది రెండవ అంచ బ్లాకుగా మార్చబడవలసి ఉన్నప్పటికీ దీనికి కేటాయించిన మొత్తాలు చాలావరకు ఖర్చుగానందున యీ మార్పును 1962 మార్చి 31వ తేదివరకు వాయిదా వేశారు. బ్లాకు ప్రారంభించబడినప్పటి నుండి 14,197-94 మణుగుల మేలు రకం విత్తనాలు సుమారు 19886 ఎకరాలలో చల్లేనిమిత్తం పంచిపెట్టబడినవి. కంపోస్టు యెరువునేగాకుండా 38732 మణుగుల రసాయనిక ఎరువులనుకూడా పంచిపెట్టారు. 4769 ఎకరాల మేరలో పచ్చి ఎరువులుకూడా వేశారు. యీబ్లాకులో 3 వ్యవసాయ గిడ్డంగులు వున్నాయి. వ్యవసాయ దారులకు మేలురకం విత్తనాలు సరఫరా చేయడము, రసాయనిక యెరువులు ఇవ్వడము యీగోదాములవని. లక్సెట్టిపేట మంచిర్యాలలో రెండు వ్యవసాయవిత్తనాల గిడ్డంగులుకూడా నిర్మించబడుతున్నవి. 115 వరి, మొక్కజొన్న ప్రదర్శన క్షేత్రాలు, వ్యవసాయదారుల భూములలోనే 16 విత్తనాల క్షేత్రాలు నెలకొల్పబడినవి.

నీటిపారుదల

నీటిపారుదల సౌకర్యాలకు బావుల త్రవ్వకము, మరమ్మతులకు, భూములకు కట్టలు పోయుటకు, విద్యుచ్ఛక్తి మోటార్లు సరఫరా చేయుట మొదలగు పనులకు యీ బ్లాకు స్థాపించబడినప్పటినుండి రు. 213585లు ఖర్చు చేయబడినవి. యీబ్లాకు ప్రాంతంలో 586 బావులు త్రవ్వకము, బాగుచేయటము జరిగి మొత్తము 2528 యెకరాల మెట్టభూమి సాగుచేయబడినది. 26 విద్యుచ్ఛక్తి మోటార్లు వ్యవసాయదారులకు అప్పుపై సరఫరా చేయబడినవి. 7 పశువుల ఆసుపత్రులు యీ బ్లాకులో వున్నాయి. బ్లాకు ప్రారంభించబడినప్పటినుంచి వీటిలో 26852 పశువులకు చికిత్స చేయబడినది. 1,50,289 పశువులకు టీకాలు వేయబడినవి. 8782పశువులకు విత్తులు కొట్టబడినవి. మంచిర్యాల, టూపలపూరంలలో రెండు చిన్న పశువుల ఆసుపత్రులు పనిచేస్తున్నాయి. కీలక గ్రామ పథకము క్రింద మండమర్రిలో ఒక ఉపకేంద్రము వున్నది. 5 ప్రైవేటు కోళ్ళ పెంపక కేంద్రాలలో ఇప్పటికి 8 కేంద్రాలు స్థాపించబడినవి 5 కృత్రిమ పిండోత్పత్తి ఉపకేంద్రాలలో 3 ప్రారంభించబడినవి. 500 ఎకరాలలో ఒక పశుపెంపక కేంద్రాన్ని స్థాపించాల్సి వున్నది.

విద్యారంగం

80 కొత్త పాఠశాలలు తెరవబడి, 7 పాఠశాలలు బేసిక్ పాఠశాలలుగా మార్చబడినవి. విద్యార్థుల సంఖ్య 1,140కి పెరిగింది 10 పాఠశాలాభవనాలు నిర్మింపబడి మరో 7 భవనాలు నిర్మాణ దశలో వున్నవి. 6 గ్రామాలలోమధ్యాహ్నభోజనపథకం అమలు పరచడి మరో 10 గ్రామాల్లో అమలు చేయ ప్రయత్నించబడుతున్నది. బ్లాక్ ప్రారంభించ బడినప్పటినుండి 120 పయోజన విద్యాకేంద్రాలు తెరవబడి అందు 1,115 మందికి విద్యగరపబడింది. 26 గ్రామసహాయక శిక్షణతరగతులు జరుపబడి 1042 మందికి శిక్షణ ఇవ్వబడింది. 19 యువజన క్లబ్‌లకు భజన పరికరాలు, ఆటలకు సహాయం చేయబడింది. యువజన క్లబ్‌లను యువకమండలులుగా మార్చేప్రయత్నంజరుగుతున్నది బ్లాక్ కేంద్రములో ఒక సమాచార కేంద్రము తెరవబడితిది. బ్లాక్‌లోని వివిధ గ్రామాలలో 26 పశువాలయాలు ప్రారంభించబడినవి. రాపల్లి గ్రామములో గ్రామీణ రేడియో గోష్ఠి నెలకొల్పబడింది. ఆరోగ్య శానిటేషన్ పథకాన్నుసరించి 224 మంచి నీటి బావులు త్రవ్వబడ్డాయి. మరో 10 బావుల త్రవ్వకం జరుగుతున్నది. కాసీపేట గ్రామంలో రు. 10,000 ల ప్రజల విరాళముతో ఆరోగ్య కేంద్రము స్థాపించబడినది. ఈ బ్లాకులో 115 సహకార సంఘాలు పనిచేస్తున్నవి. మొత్తము సభ్యుల సంఖ్య 7819, పెట్టుబడి ధనము రు. 29850లు. అప్పురూపకంగా ఇప్పటికి రు. 1,88,696 ల మొత్తము యివ్వబడింది. యిప్పటి సహకార సంఘాలను, సేవాసహకార సంఘాలుగా మార్చేప్రయత్నంజరుగుతున్నది. ప్రథమదశలో 80 సంఘాలను సేవాసహకార సంఘాలుగా మార్చాలని నిశ్చయించబడింది.

గ్రామీణ చేతిపనులు

1958-59 సంవత్సరములో 8 పరిశ్రమల సహకార సంఘాలు స్థాపించబడి యీ సంవత్సరములో మరో నాలుగు సంఘాలు స్థాపించబడినవి. వీటిలో 110 మందిని సభ్యులుగా చేర్చబడి రు. 14625 అప్పుగా ఇవ్వబడింది. రు. 2,750లు గ్రాంటుకూడా ఇవ్వబడినది. వృత్తిపనివారు తమ పనులలో అభివృద్ధి సాధించేందుకు వీలుగా రు. 2850ల మొత్తము అప్పుగా మంజూరు చేయబడింది. మంచిర్యాలలో గ్రామీణ సామూహిక వర్కుషాపు ప్రారంభించబడింది. కుమ్మరిపనిలో ప్రదర్శనాయూనిట్ స్థాపించబడింది. జన్నారం గ్రామములో వెదురు కర్రపనిలో శిక్షణతోకూడిన ప్రదర్శన నెలకొల్పబడింది. ఇందుకై రు. 7650 ఖర్చుచేయబడి 10 మందికి శిక్షణ ఇవ్వబడింది. రు. 9800 ఖర్చుతో చెక్కబొమ్మలుచేసే శిక్షణ కేంద్రము ఏర్పాటు చేయబడి 10 మందికి శిక్షణ ఇవ్వబడింది. కుట్టుపని అల్లికం పనులలో 20 మంది స్త్రీలకు శిక్షణ ఇవ్వబడింది. లక్సెట్టిపేటలో ఖాదీప్రచారసమితి విభాగము తెరవబడి ఇప్పటికి రు. 1,80,000ల ఖాదీ ఉత్పత్తి చేయబడింది. మంచిర్యాలలో కుట్టుపని కేంద్రము నిర్వహించబడుతున్నది. 28 మంది శిక్షణలోఉన్నారు. 18 మహిళామండలులు స్థాపించబడి 4,449 మంది సభ్యురాండ్రు చేర్పబడ్డారు. 199 పొగరాని పొయ్యిలు నిర్మించబడినవి. 100 కిపాన్ రాట్నాలు పంచబడినవి. బ్లాక్ ప్రారంభించబడినప్పటినుండి 51 మైళ్ళ కచ్చారోడ్లు, 58 మైళ్ళ పక్కారోడ్లు వేయబడినవి.

అంగోలాపట్ల పోర్చుగీసు ప్రభుత్వవిధానం

బర్మా ప్రధాని ఉను నిరసన

రంగూన్, ఆగస్టు 16

అంగోలాలో మూక ఉమ్మడి దౌర్జన్యాలకు హత్యలకు పూనుకుంటున్న పోర్చుగీసు ప్రభుత్వ విధానాన్ని నిన్న బర్మా ప్రధాని ఉను ఖండించారు. బర్మా ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ ఉను మూడు వందల సంవత్సరాలకు పైగా అంగోలా పోర్చుగీసు వలస రాజ్యంగా ఉందనీ దాన్ని ఇంకా తమ క్రిందనే ఉంచుకోవాలన్న కాంక్షతో అంగోలా తమ రాష్ట్రంగానే పోర్చుగీసు ప్రభుత్వం చిత్రిస్తున్నప్పటికీ అంగోలా పోర్చుగీసు వలసగానే ఉన్నదనీ అన్నారు. ఆఫ్రికాలో సంభవిస్తున్న చైతన్యంవల్ల అంగోలా వ్యవహారాలు క్రమంగా బైటపడుతున్నాయనికూడా ఆయన ప్రస్తావించారు. అంగోలాలో సంస్కరణలను ప్రవేశపెట్టేందుకు బదులుగా దమననీతికి పోర్చుగీసు ప్రభుత్వం తలపడుతున్నందుకు ఉను నిరసన తెలిపారు.

శ్రీ గోగినేని వెంకట సుబ్బయ్య మృతి

(స్వ. వి.)

విజయవాడ, ఆగస్టు 16

శ్రీ గోగినేని వెంకట సుబ్బయ్య నాయుడు యీ నెల 12 వ తేదీ మధ్యాహ్నం మాచవరంలో గల తమ స్వంత భవనంలో మరణించారు. మరునాడు వారి భౌతిక దేహానికి వారి స్వగ్రామమైన మాసికొండలో అంత్యక్రియలు జరిగాయి.

వీరు ఇక్కడి లయోలా కాలేజిలో ఒక హాస్టలు, మద్రాసు కేసరికుటీరం హైస్కూలులో ఒక విభాగము, రావూరుతాలూకా సైదాపేటలోఒక హైస్కూలు, బెంగుళూరు జిల్లా వైటఫీల్డులో ఒక పశువైద్యశాల, తెనాలిలో పశువైద్య విద్యాలయానికి ఒక భవనం కట్టించారు. హృషికేశంలోని ఆంధ్ర ఆశ్రమానికి 50 వేల రూపాయల విరాళాల నిచ్చారు.

వారి తండ్రిగారి పేరుతో మాసికొండలో ఒక హైస్కూలు కట్టించారు. వారి పెద్దకుమారుని పేర తెన్నేరులో ఒక ఆసుపత్రి భవనము కట్టించారు.

వీరి వయస్సు 56 సంవత్సరాలు.—

సోన్‌పూరులో కాల్పులు

ముగ్గురికి గాయాలు

పాట్నా, ఆగస్టు 15

ఉత్తర బిహార్‌లోని శరణజిల్లాకు చెందిన సోన్‌పూర్‌లో ఒకరైల్వేమేజిస్ట్రేట్ ఇంటిమీదికి దాడిచేసిన ఉద్రిక్త జనసమూహాన్ని చెదరగొట్టే నిమిత్తం పోలీసులు నేడు కాల్పులు జరుపగా ముగ్గురు గాయపడినారు.

ఆగ్నేయ రైల్వే పై టికెటులేని ప్రయాణీకులను అధికారులు ఆటకాయించి కొందర్ని సోన్‌పూర్ స్టేషనులో అరెస్టుచేశారు. అరెస్టయిన వారిని విడుదల చేయించాలని కోరుతూ ఒక గుంపు రైల్వేమేజిస్ట్రేటు ఇంటిమీదకు దాడిచేసింది. ఈసందర్భంగా కాల్పులు జరిగాయి.

దేశైక్యతా పరిరక్షణ ప్రధాన కర్తవ్యం

ఇందుకు వ్యతిరేకించేశక్తుల్ని నిర్దాక్షిణ్యంగా అణచవలసిందే

ప్రధానినెహ్రూ స్వాతంత్ర్య దిన హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 16

యావద్భారతదేశ సమైక్యతా పరిరక్షణమే నేటి ప్రధాన కర్తవ్యమనీ ఇందుకై దేశస్థులందరి భావైక్యత ఆధ్యాత్మికైక్యత సాధించడం అత్యవసరమనీ నిన్నఉదయం 14వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎర్రకోటపై త్రివర్ణ పతాకం ఎగురవేస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు. మతంపేరుతోగాని, మరో రూపంతోగాని ఈ దేశైక్యతను బలహీనపరిచేశక్తులు భంగపరిచే శక్తులు ఎదురయితే నిర్దాక్షిణ్యంగా అణచవలసిందే అని కూడా ఆయన ఉద్ఘాటించారు.

నిన్న ఉదయం ఢిల్లీలో చినుకులు పడుతున్నప్పటికీ ఈపతాకోత్సవానికి వేలాది ప్రజ హాజరయ్యారు. వర్షం కురుస్తుండగా ప్రధాని ఆవాసంలోతడుస్తూనే పతాకాన్ని ఎర్రకోట మీద ఎగురవేశారు. ఒక అధికారి ఆయన కోసం గొడుగుపట్టబోగా ప్రధాని నిరాకరించారు. ప్రధాని పతాకం ఎగురవేస్తుండగా శతఘ్నులు ప్రేల్చారు, జనులు జయజయ ధ్వానాలు చేశారు. అంతకు మునుపు ప్రధాని గౌరవవందనం స్వీకరించారు.

దేశం నలుమూలలా కూడా నిన్న భారత స్వాతంత్ర్య దినోత్సవం కొత్త బాధ్యతల వలన ఏర్పడిన శ్రద్ధాసక్తులతో జరుపబడింది.

ప్రధాని నెహ్రూ తన ఉపన్యాసములో మాస్టర్ తారాసింగ్ పేరును పేర్కొనకుండా తమ తమ కోరికల్ని తీర్చుకోడానికి ప్రాయోపవేశాలకు పూనడం ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతికాదనీ ఇలాప్రతివారూప్రాయోపవేశాలు ప్రారంభిస్తే ఎవరి కోరికను తీర్చగలం అని ప్రశ్నించారు. ఇలాంటి పద్ధతులు దేశ ఐక్యతకు భంగహేతువు అని ఆయన హెచ్చరించారు.

నిన్న సాయంత్రంరాష్ట్రపతి భవన్‌లో ఈతాత్కాలిక రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ స్వాతంత్ర్య దినోత్సవపు విందుజరిపారు. దాదాపు 2 వేల మంది హాజరయ్యారు.

లక్నోలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా టాగూర్ స్మృతిచిహ్నమయిన రవీంద్ర రంగశాల (12లక్షల అంచనా)కు శంకుస్థాపన జరుపబడింది. మదరాసు రాష్ట్రంలో ఈ సందర్భం పురస్కరించుకొని 17 వేల కార్మిక కుటుంబాలకు ప్రభుత్వ సిబ్బంది భిమా పథకం విస్తరింప జేశారు. పంజాబ్‌లో రాజధాని చండీగఢ్‌లో జరిగిన సైనిక విన్యాసంలో ముఖ్య మంత్రి ప్రతాప్‌సింగ్ కయిరాన్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అసాంఘిక శక్తుల నిరోధానికి సర్వ చర్యలూ గయికొనబడగలవని హామీ ఇచ్చారు.

భారతప్రధాని శ్రీ నెహ్రూనిన్న ఎర్రకోట బురుజులపై నిలబడి మాట్లాడుతూ "మనకళ్ళముందు పొగ క్రమ్మి ఉండగా మనమేమి చూడగలం? ఆ పొగ తొలగాలి. అప్పుడే స్వచ్ఛమైన సూర్యకాంతిలో మనం ఋజు విషయాల్ని దర్శించగలం" అన్నారు. పంజాబులో ఉద్రిక్త పరిస్థితిని ప్రస్తావిస్తూ ఆయన ఉద్రేకాలకు లోనుకాకుండా ఎవరికి వారు సంయమనం కొనిప్రవర్తించాల్సిందిగా కోరారు. చెడుపద్ధతుల్ని అనుసరించేవారెన్నడూ మంచిలక్ష్యాల్ని సాధించలేరని ప్రతివారు గుర్తించుకోవాలని శ్రీ నెహ్రూ హిందూ సిక్కు నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఇండియాలో మనం రూపొందిస్తున్నది హిందూ సమాజం కాదు, ముస్లిం సమాజంకాదు లేదా సిక్కు సమాజమూకాదు, మనం రూపొందించేది భారతీయ సమాజంఅని నెహ్రూ ఉద్ఘాటించారు.

అంతకు క్రితం దినం లోకసభలో ప్రవేశపెట్టబడిన దాదానాగర్‌హవేలీ విలీనీకరణ బిల్లును ప్రధాని ప్రస్తావించగా ప్రజలు హర్షధ్వానాలు చేశారు. అవి ఎంతచిన్న ప్రాంతాలయినా మనకు ప్రియమయినవి అని ఆయన అన్నారు. ఈ ప్రాంతాలు మనలో కలిసి పోతున్నాయి. ఇంతేకాదు ఇలాంటి మరికొన్ని చిన్నప్రాంతాలు కూడా నేడో రేపో మనలో కలిసిపోగలవు అని ప్రధాని నెహ్రూ గోవా, డయ్యూ, డామన్‌లను ఉద్దేశించి పేర్కొనగా కూడా ప్రజలు హర్షధ్వానాలు చేశారు. ఇతరుల ప్రాంతాల్ని ఆక్రమించుకొనే జమీందారీ మనస్తత్వం భారతదేశానికి లేదు. అవి మన ప్రాంతాలు కాబట్టే మనకు చెందాలని కోరుతున్నాం అని శ్రీ నెహ్రూ అన్నారు.

సరిహద్దులలో ఏర్పడుతున్న ప్రమాదాల్ని ప్రస్తావించి ప్రధాని నెహ్రూ మనం ఎల్లప్పుడు సర్వ సన్నద్ధులుగా ఉండాలని హెచ్చరిక చేశారు.

బిహారులో 5వేల ఆంధ్రులు

హైద్రాబాద్, ఆగస్టు 16

బిహార్‌లో నివసిస్తున్న 5 వేల మంది ఆంధ్రులలో 2 వేలమంది ధన్‌బాద్ పారిశ్రామిక క్షేత్రాలలోనే యున్నారని, ఆంధ్రులు బిహార్ ప్రజలతో కలిసిమెలసి తిరుగుతూ ఆ ప్రాంతాభివృద్ధి కెంతో దోహదం చేయుచున్నారని ప్రస్తుతం నగరానికి విచ్చేసిన ఆంధ్ర విజ్ఞాన సమితి మాజీకార్యదర్శి శ్రీ సూరిచెట్టి అప్పారావు నాయుడు తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నగరమును దర్శించుట యెంతో ఆనందముగా యుందని ఆయన చెప్పారు. ఆయన శ్రీ కాళేశ్వరరావును, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను కలిసి చర్చలు జరిపారు. బిహార్ లోనిఆంధ్రులనుగూర్చి నాయుడుగారు వారికి వివరముగా తెలియజేశారు. శ్రీ కాళేశ్వరరావు తమ 6 తెలుగురచనలను శ్రీ అప్పారావు నాయుడుకు యిచ్చారు.

తిరుపతిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటునకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

తిరుపతి, ఆగస్టు 16

తిరుపతిలో వ్యవసాయ కళాశాలను వర్తమాన సంవత్సరములోనే స్థాపించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయించింది.

ఈ తిరుపతి వ్యవసాయ కళాశాల శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధించి ఉంటుంది.

ఈ సందర్భంలో అవసరమయిన ఏర్పాట్లు చేయడానికి కాలేజికి, హాస్టళ్ళకు భవనాల వసతి సౌకర్యాలు చూడడానికి గాను రాష్ట్రవ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథ రెడ్డి తిరుపతికి వచ్చారు.

నవంబరులో ఐదవ అఖిలభారత యువజన కాంగ్రెసు మహాసభలు జరుపడానికి కూడా తిరుపతిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆంధ్రా యూత్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జె. రాధాకృష్ణరెడ్డి అధ్యక్షులుగా ఆహ్వాన సంఘం ఏర్పడింది.

పశ్చిమ బెర్లిన్ మేయరు విజ్ఞప్తి

బెర్లిన్, ఆగస్టు 15

"తోటి జర్మన్ సోదరులపై తుపాకులు ప్రయోగించేందుకు వినియోగపడకండి" అని పశ్చిమబెర్లిన్ మేయర్ హెర్ విల్లీ బ్రాంట్ నిన్న తూర్పుజర్మనీ సైనికులకు విజ్ఞప్తి చేశాడు.

పశ్చిమబెర్లిన్ మేయర్ కార్యాలయము వెలుపల జరిగిన ఒకప్రదర్శనను ద్దేశించి ప్రసంగిస్తూ ఆతడు తాము ప్రశాంతంగా ఉండదలిచాడు.

ప్రపంచ పరిస్థితులప్రభావితమవుతూనేవున్నాయి. ఆయన ప్రస్తావించిఆయుధాల ప్రయోగానికే రాజ్యాలు దిగితే ప్రపంచం ఒక పెను శ్మశానముగా మారడము తప్పనిసరి ఫలితం ఉండదన్నారు.

ఆయన ప్రభుమంలో భారతస్వాతంత్ర్య సమరనేత మహాత్మునికి అంజలి ఘటించారు. స్వాతంత్ర్యానికయిఅసువులుబాసిన వీరవరుల్ని సంస్మరించారు.

కష్టించి కృషి చేసి భవిష్యత్తును సముజ్జ్వలం చేసుకోవాలని ప్రధాని శ్రీ నెహ్రూ దేశస్థులందరునూ కోరారు.

రాష్ట్రాల రాజధానులనుండి ఇతర ప్రధాన కేంద్రాల నుండి కూడా స్వాతంత్ర్య దినోత్సవ వార్తలు చేరాయి.

లేఖలు

ఆక్ట్రాయి అనర్థకం

అక్కడ!

నగర పురపాలక సంఘం వారు ఆక్ట్రాయి పన్నును మోడల్ షె

అంకలేశ్వర్ నూనె గనుల నుండి ఉత్పత్తి ప్రారంభం

అంకలేశ్వర్, ఆగస్టు 16

గుజరాత్ రాష్ట్రంలో అంకలేశ్వర్ నూనె గనుల నుండి మొట్ట మొదటి సారిగా క్రూడాయిల్ నిన్న వెలికి తీయబడింది. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిన్న 10 టన్నుల క్రూడాయిల్ తీశారు. సెప్టెంబరు వరకు వెలికి తీయబడే నూనెను అంకలేశ్వర్ లోనే నిలువచేసి ఒక్కసారిగా 200 టన్నుల నూనె బొంబాయిలోని బర్మా షెల్ శుద్ధి కర్మాగారానికి సరఫరా చేస్తారు. 1962 జనవరి 1 నుండి యీ నూనె గనుల నుండి రోజుకు 150 టన్నుల నూనె ఉత్పత్తి చేయబడుతుంది.

అంకలేశ్వర్ లో మొత్తం 15 బావులు తీయగా వాటిలో 13 బావులందు నూనె పడింది.

సిలోన్ లో అత్యవసరస్థితి పొడిగింపు

కొలంబో, ఆగస్టు 16

సింహళంలో అత్యవసర పరిస్థితిని నిన్న సింహళ ప్రభుత్వం తిరిగి పొడిగించింది. ఇప్పటికి 5 నెలల క్రితంయీ అత్యవసర స్థితి ప్రకటింపబడింది.

5 వ వారం!
అనుపమ చిత్రాస్
ప్యార్ కి ప్యాస్
(గేవాకలర్ & సినిమాస్కోప్)
బసంత్ - హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
—కవితా పిక్చర్స్ విడుదల.

ఉత్తమ వినోదమునకు తప్పక చూడండి!
ఎ. వి. ఎమ్స్:
ఛాయ
(హిందీ)
తా: ఆషాఫారెఖ్, సునిల్ దత్, నిరూపారాయ్, నజీర్ హుస్సేన్, మోహన్ ఛోటి, లలితాపవార్.
ప్రభాత్ - హైదరాబాద్.
నేడు 3 ఆటలు:
2-45, 6-15, 9-30.
ప్యారడైజ్ - సికింద్రాబాద్.
ప్రతిరోజు 2 ఆటలు:
6-15 మరియు 9-30.
హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్
(Bahar)

నగర వార్తలు

భారత భక్త సమాజము చుడీబజారులో

భారత భక్త సమాజము ఆధ్వర్యాన 14 వ తేదీన ఒక అత్యవసర సమావేశము జరిగి గణేశ ఉత్సవమును గురించిన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీకి అధ్యక్షులు శ్రీ కె. శంకరయ్య సెక్రటరీ బి. కాంతయ్య కోశాధ్యక్షుడు ఎస్. బాలయ్య ఉపకార్యదర్శి ఆర్. విఠల్ రావ్ ఎన్నుకొనబడినారు. శ్రీ కోట శ్రీనివాసరావుచే వ్రాయబడిన నాటకం ప్రదర్శించాలనికూడా నిర్ణయించబడింది.

రాగ రాగిణి నాటికా ప్రదర్శన

ఫిల్ ఖానాలోని "కళా నివేదిత" సంఘ సభ్యులు, "రాగ రాగిణి" నాటికను, కన్యకా పరమేశ్వరీ బాలికా పాఠశాలలో 12 వ తేదీన ప్రదర్శించారు. ఈ నాటికా రచయిత శ్రీ గొల్లపూడి మారుతీరావు; మొదటగా దీన్ని విజ్ఞాన కళా కేంద్ర సభ్యుల సమక్షంలో ప్రదర్శించటం జరిగింది. కళా కేంద్ర ప్రముఖ సభ్యులు డాక్టర్ రంగారావుగారు శ్రీ ఎం. వి. సుబ్బారావు, శ్రీ శాశీనాథం విచ్చేశారు. విజ్ఞాన కళా కేంద్రంవారి ఆధ్వర్యాన దీన్ని మరల ప్రదర్శింపజేస్తామనివారు వాగ్దానం చేశారు. కళానివేదితవంటి సంఘాలకు, బహుముఖ ప్రోత్సాహం లభించవలసి ఉందని వారు చెప్పారు.

సమితి జనరల్ అసెంబ్లీలో అల్జీరియా సమస్య

29 ఆఫ్రేషియా రాజ్యాల ప్రతిపాదన

న్యూయార్కు, ఆగస్టు 16

అల్జీరియా సమస్యను చర్చించి పరిస్థితికి అనుగుణమైన చర్యతీసుకోడానికి తీర్మానించాల్సిందిగా నిన్న ఒక మెమొరాండం ద్వారా 29 ఆఫ్రికా, ఆసియా రాజ్యాలు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీని కోరినవి.

ఈ రాజ్యాల్లో ఇండియా కూడా ఉంది.

సెప్టెంబరు 19న ప్రారంభమయ్యే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 16వ సమావేశం అదెండాలో అల్జీరియా సమస్యను చేర్చాలని యీ రాజ్యాలుకోరాయి

విజయవాడలో కమ్యూనిస్టుల రాజీనామాలు

విజయవాడ, ఆగస్టు 16

విజయవాడ 28,29వ వార్డులలోని ఈదిగువ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, కమ్యూనిస్టుపార్టీతోగల సంబంధాలు పూర్తిగా వదులుకుంటూ ప్రకటించారు.

గడ్డం పత్యం, మైలవరపు యోబు, డాక్టరు బాట్రగడ్డ సుబ్బారావు, దాసరిఫిలిప్, రాగిసెట్టి యోహాను, కటవరపు జాను, ఏసుపోస కొండయ్య, యర్రమాల లూథర్ పాలు, బొమ్మల లింగాలు, దమ్ముల రాఘవులు, పంథాబోజిప్ప, కలేకూరి వెంకటరత్నం, షేక్ కాశింసాహెబ్, మెరకన పల్లి శిఖామణి, వీరుగాక చాలా కాలము నుండి కమ్యూనిస్టుపార్టీలో ప్రముఖ పాత్రవహించి పాసు భూతిపరులుగా ఉన్న మరొక 20 మంది కమ్యూనిస్టుపార్టీతో పూర్తిగా సంబంధాలు వదులుకుంటున్నారని తెలియజేయబడుతున్నది.

కృష్ణానీరు వదలి గోదావరి నీటిని వాడుకోవాలట

ఆంధ్రప్రదేశ్ అవసరాల్ని గూర్చి మైసూరు మంత్రి దృక్పథం

బెంగుళూరు, ఆగస్టు 16

కృష్ణానదీజలాల విషయమై వాటి పునఃపంపిణీకి సంబంధించిన మైసూరు ప్రభుత్వవాదన న్యాయబద్ధమయినదీ, నైతికమయినదీనని కేంద్రం విశ్వసించినట్లు 14వ తేదీన మైసూరువారు వ్యవహారాల మంత్రి శ్రీ హెచ్.ఎం. చెన్నబసప్ప తెలియజేశారు. శ్రీ చెన్నబసప్ప కేంద్ర ఇరిగేషన్ మంత్రితో కృష్ణా-గోదావరి నదీజలాల పునఃపంపిణీ విషయమై చర్చించి తిరిగివచ్చినారు. కృష్ణాగోదావరీనదులు జాతీయనదులు కాబట్టి వాటిజలాలు అన్యధిక వ్యయోజనకరంగా వినియోగం కావాలనీ తాను చెప్పిన వివరాల ద్వారా మైసూరుదృక్పథాన్ని కేంద్రం అవగాహన చేసుకొన్నదనీ శ్రీ చెన్నబసప్ప అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వారు వాడుకోజాలినంతకన్న ఎక్కువగా గోదావరినీరు లభిస్తున్నదనీ గోదావరినీరు చాలా వృథా అయిపోతున్నదనీ కూడా శ్రీ చెన్నబసప్ప అభిప్రాయం వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా నది నీటిని కొంతవదలివేసి గోదావరి నీటిని వినియోగించుకోవాలనీ రామపాదసాగర్ ప్రాజెక్టును నిర్మించుకొని తనఅవసరాలను తీర్చుకోవాలనీ తాను మునుపు సూచించినట్లు శ్రీ చెన్నబసప్ప అన్నారు. ప్రస్తుత నాగార్జునసాగర్ ప్రాజెక్టు కొంతఇబ్బందికరంగానే ఉన్నట్లు శ్రీ చెన్నబసప్ప అభిప్రాయం వెల్లడించారు.



మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, ఆగస్టు 16
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	57-50 62-00
గుజ్జులు ,,	62 50 64-00
నెం 19 నెంబర్లు	53-00 62-00
దొడ్డు బియ్యం	56-00 57-50
గర్కలు	55-00 58-000
నానకరాలు	60-00 62-50
బంగారుతీగెలు	65-00 67-00
గొట్టెబియ్యం	51-00 53-00
24 నెంబర్లు	65-00 67-0
ఎస్.కె.కె. బియ్యం	64-00 66-0
కొత్తసాంబర్లు	66-00 75-00
పాతసాంబర్లు	68-00 77-00
కుసుమబియ్యం	80-00 81-00
వచ్చకొన్నలు	82-00 83-00
చట్టికొన్నలు	84-00 86-00
తెల్లకొన్నలు	36-00 40-00
పసుపు	118-00 120-00
కందులు పెద్దవి	42-00 44-00
కందులు చిన్నవి	85-00 87-50
మినుములు	50-00 56-00
సెనగలు	43-00 46-00
పెసలు	85-00 89-25
వులవలు	85-00 85-50
బెల్లం	24-00 36-00
మిరపకాయలు	90-00 130-00
చింతపండు	65-00 95-00
వుల్లిగడ్డ	26-00 30-37
ఎల్లిగడ్డ	70-00 87-00
తెల్ల నువ్వులు	130-00 145-00
అముదాలు	65-00 66-00
ధనియాలు	72 00 80-00
కుసుమలు	48-00 51-00
యిలాతిపప్పు-పెద్దది	116-00 120-00
యిలాతికాయ నం॥18	80-00 87-00
బన్సి గోధుమలు	54 00 58-00
శర్బతి గోధుమలు	47-00 52-00
పత్తిగింజలు	30-00 36-00
కందిపప్పు పెద్దది	59-00 61-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	48-00 55-00
మినుపపప్పు	74-00 76 00
పెసరపప్పు	65-00 68-0
పల్కునూనె 10 కిలో	22-50 21-50
కల్నిపిండి	24-00 24-25
అనుములు	58-00 44-00

సిగరెట్ ఫ్యాక్టరీ స్థాపనకై అభ్యర్థన

గుంటూరు పట్టణ బీడీకార్మిక సంఘ తీర్మానాలు

(స్వ. వి.)
గుంటూరు, ఆగస్టు 16

గుంటూరు పట్టణ బీడీకార్మిక సంఘ పంచమ వార్షికోత్సవం శ్రీ కనపర్తి నాగయ్య అధ్యక్షతన ఇటీవల జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఐ.ఎన్.టి.యు.సి. కంపెనీ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ సభను ప్రారంభిస్తూ అంతర్జాతీయ కార్మిక సమాఖ్యనుగూర్చి, దేశీయ కార్మిక సమస్యలను గూర్చి వివరించారు. బీడీకార్మిక సంఘాల్లో గుంటూరు పట్టణ బీడీ కార్మిక సంఘం 13 వేల మంది సభ్యత్వముతో ద్వితీయ స్థానమాక్రమిస్తున్నదనీ ఐ.ఎన్.టి.యు.సి. కార్మిక సంఘంలో 14700 మంది కార్మికులు గలరనీ తెలియ జేశారు.

శ్రీ డి.వి. అప్పారావు, శ్రీనాథం నరసింహారావు ఆయా సమస్యలను గురించి తెలియ జేశారు.

అనంతరం ఈ క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి.

1 లోగడఉన్న కార్మికుల సంఖ్యను తగ్గించరాదుపనిరోజులసంఖ్యనుతగ్గించరాదు.

2. రాష్ట్రంలోని అన్ని బీడీకార్మిక కంపెనీలు, ఫ్యాక్టరీ చట్టాన్ని, కనీస వేతనాల చట్టాన్ని తు.చ. అమలు జరుపాలి.

3. బీడీకార్మికులపై పనిచేయు సీజనల్ కార్మికులకు ప్రావిడెంటు ఫండు సౌకర్యం లభింప చేయాలి.

4. ఆకాశాన్నంటుచున్న ఆహార ధాన్యాలధరలను, ఇతర జీవితావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టటానికి తక్షణ గట్టి చర్యలు తీసికోవాలి.

5. 1961 సంవత్సరంనాటి బీడీకార్మిక నిల్వల విడుదలకు ప్రభుత్వం వెంటనే గట్టిచర్యలు తీసికోవాలి.

6. ప్రసిద్ధికెక్కిన బీడీకార్మికుత్పత్తి చేయు గుంటూరులో సిగరెటు ఫ్యాక్టరీని నిర్మించే సందర్భంలో ఆయాపెట్టుబడిదారులకు ప్రభుత్వం తగినప్రోత్సాహాన్ని ఇవ్వాలి.

7. నాగార్జునసాగర్ ప్రాజెక్టును జాతీయప్రాజెక్టుగాగుర్తించి, దాని నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలి.

8. బంజర్లు వేలం వేయు పద్ధతిని సాగులోఉన్న బంజర్లను రాజకీయ బాధితులకిచ్చుపద్ధతిని నిరసిస్తూబంజరు సాగుదార్లకు పట్టాలనివ్వవలసినదిగా ప్రభుత్వం వారిని గట్టిగా ఈ సభవారు కోరారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెహక్కును రద్దుగావించదలచుకొన్న కేంద్ర ప్రభుత్వం వైఖరిని ఈ సభవారు నిరసించారు.

గుంటూరు పట్టణంలోనున్న దేవాదాయ శాఖవారి భూములను సరసమైనధరలకు వళపరుచుకొని, వాయిదా పద్ధతిపై తీర్చునట్లు గృహావసతిలేని వారికి, ఆ భూములలో గృహావసతి కల్పించాలిని ఈ సభవారు అర్థించారు.

సంజీవయ్య నగర్ వాసులపై బనాయించిన క్రిమినల్ కేసులను ఉపసంహరించాలనీ, ఇచ్చట ఇండ్లువేసికొనిన వారికి ఉచితంగా పట్టాలనిచ్చి, మిగతా వారికి వాయిదాలమీద తీర్చుకొను పద్ధతిపై స్వల్పరేటుకు స్థలం ఇవ్వాలని కోరుతూ ఈ సభవారు కోరారు.

నగరంలోని హైవేస్, మునిసిపల్ రోడ్ల మార్జనుల మీదగల పేదవారి గృహాలను, ప్రశ్నామ్యాయస్థలాలను చూపకుండా తొలగించరాదని ఈసభవారు తీర్మానించారు,

ఈ క్రిందివారితో నూతన కార్యవర్గం ఎన్నుకొనబడినది.

అధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్య, ఉపాధ్యక్షులు శ్రీ జి. సూర్యనారాయణ, శ్రీమతి జి. పార్వతమ్మ, రోశమ్మ, ప్రధానకార్యదర్శి శ్రీ కె. ఎం. లింగం ఇతర కార్యదర్శులు శ్రీయుతులు కె. వెంకట్రావు, కె.జి. రెడ్డి, శ్రీమతి పి.సత్యవతిగారలు మొత్తం 144 మందితో కౌన్సిలు ఏర్పడినది.

మరింగంటి వేంకట నృసింహాచార్యుల అస్తమయం

రామగిరి, ఆగస్టు 16

రామగిరి (నల్లగొండ) లో యీ నెల 8 వ తేదీ మంగళవారము రాత్రి కనగంటి ఆసూరి మరింగంటి వేంకట నృసింహాచార్యులు పరమపదించారు. వీరికి ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు. వీరి వయస్సు 55. వీరు ఉభయభాషా ప్రవీణులు. 20 నాటకములు, శతకములు, తారావళులు రచించినారు. వీరు సూర్యాపేట నివాసులు. వీరి కుమారుడు పురుషోత్తమాచార్యులు ఉపాధ్యాయులుగా ఉండుటచే వీరి పోషకములో రామగిరి (నల్గొండ) లో నివాసముగాయుండి, రామగిరి శ్రీ రామచంద్రస్వామి వారి దేవస్థానములో రామాయణ, భారత, ప్రబంధ పురాణాలు ప్రవచించి భక్తులచే దేవస్థానకమిటి వారిచే సన్మానము పొందినారు. వీరు మూడు నాలుగు నెలల నుంచి నంజు వ్యాధిచే బాధపడుతూ ఉన్నారు.

దేశగౌరవం, పతాకప్రతిష్ఠ కాపాడేందుకు అనితరత్యాగం

సైనికవందనం స్వీకరిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉద్బోధ

రాజధానిలో అపూర్వోత్సాహం

హైదరాబాద్, ఆగస్టు 16

భారత జాతీయ స్వాతంత్ర్య దినోత్సవము నిన్న హైదరాబాదు, సికిందరాబాదు నగరాల్లో అత్యుత్సాహముతో జరుపబడింది. ప్రతి మొహల్లాలోను పతాక వందనాలు జరిగాయి. వీధులన్నీ రంగులజండాలతో అలంకరింపబడ్డాయి. విద్యార్థులు, పౌరులు ఈ జాతీయ పర్వదిన ప్రాధాన్యాన్ని గుర్తెరిగినగర శోభను ఇనుమడింపజేస్తూ జాతీయతకు ఉద్బోధకముగా యీ ఉత్సవాన్ని నిర్వహించారు.

దేశగౌరవాన్ని జాతీయ పతాక ప్రతిష్ఠను యినుమడింపచేయుటకై యెంతటి త్యాగాలనైనాచేసి ప్రజాసేవ చేయుటకు ప్రతిజ్ఞచేయాలని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ రామోదరం సంజీవయ్య నిన్నస్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నిన్న ఉదయం సికింద్రాబాదు పెరేడు గ్రౌండ్లలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో నిర్వహించబడ్డ సైనిక కవాతుప్రదర్శనాలలో ఆయన వందన స్వీకారం చేసినతర్వాత చేసిన ప్రసంగంలో స్వతంత్ర భారతదేశంలో యీ పదునాలుగేండ్లలో తలెత్తిన అన్నిసమస్యలు పరిష్కరించడానికి కొత్తగా అధికారంస్వీకరించి కృషి చేయనారంభించిన ప్రజా ప్రభుత్వానికి సాధ్యంకాలేదని అయినప్పటికీ యింతవరకు వివిధరంగాలలో ప్రభుత్వం సాధించిన స్వల్పఅభివృద్ధి గణనీయమైనదన్నారు. దేశంలో రెండు పంచవర్ష ప్రణాళికలు నిర్విఘ్నంగా నిర్వహించ బడ్డాయి. మూడవ ప్రణాళిక ప్రారంభమవుతున్నది దేశంలో ఐక్యత సామరస్యం శాంతి అంతంత మాత్రంగావున్న కారణాన సాధించిన యీ అభివృద్ధిని గురించి ఘనముగా లెక్కించుకోవటంలో అర్థంలేదు. దేశ ప్రగతికి శాంతి ఐక్యత, సామరస్యము చాలాఅవసరము. వీటిని నెలకొల్పుట ప్రజలు తమబాధ్యతగా గుర్తించాలని ముఖ్యమంత్రి అన్నారు.

దేశరక్షణ విషయంలో అమోఘమైన కృషిచేసి తమపాత్రను నిర్వహించిన సాయుధ దళాలను ఆయన అభినందించారు. విధినిర్వహణలోతమ కర్తవ్యాన్ని బాధ్యతను సంతృప్తికరంగా నిర్వహించినందుకు యీసందర్భంలో పతకములందుకొన్న పోలీసు అధికారులను ప్రశంసించారాయన. హైదరాబాదులోని సైఫాబాద్ స్టేషన్‌కుచెందిన పోలీసు ఉద్యోగి శ్రీమదనాలవెంకయ్యకు. గుంటూరు జిల్లా వినుకొండ తాలూకాలోని ఐనవోలుస్టేషన్‌కు చెందిన ఉద్యోగి పల్లపువెంకటేశ్వర్లకు సికింద్రాబాదు రైల్వే పైప్ డు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ నరసింగ్‌ప్రసాద్ ఐ.పి.ఎస్. కు హైదరాబాదు క్రైం బ్రాంచి (సి.ఐ.డి.) పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ కాళిశా ప్రసాద్‌కు క్రైంబ్రాంచి సి.ఐ.డి. డి. వై. ఎస్. పి. షేకఅబ్దుల్ నబీ (హైదరాబాదు)కు స్పెషల్ బ్రాంచి సి.ఐ.డి. పోలీసు ఇన్‌స్పెక్టర్, శ్రీ ఇ. గోవిందరాజులు (హైదరాబాదు)కు పోలీసు పతకాలు రాష్ట్రపతి పతకాలు ముఖ్యమంత్రిచే బహూకరించబడ్డాయి.

రాజభవన్ లో

రాష్ట్రగవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఆయన సతీమణి శ్రీమతి లలితాసచార్ సమక్షంలో రాజభవన్ ప్రాంగణంలోస్వాతంత్ర్యదినోత్సవాలు ఘనముగా జరిగాయి. ఈసందర్భంలో రాజభవన్‌కుచెందిన పిల్లల విచిత్ర వేషధారణలో పోటీలు నిర్వహించబడ్డాయి శ్రీమతి లలితాసచార్ బాలబాలికలకు తిను బండారాలను బహూకరించారు. ఉత్సవాలు జరిగే సమయంలో గవర్నర్ శ్రీ సచార్ న్యూరాక్ గార్డెన్సులో మొక్కలు నాటారు.

నిన్నసాయంత్రము గోషామహాల్ పోలీసు స్టేడియంలో ముఖ్యమంత్రి జట్టుకు గవర్నర్ జట్టుకుమధ్య ఫుట్ బాల్ మ్యాచ్ జరిగి ఆట డ్రాగాముగిసినది తరువాత గోషామహాల్-స్టేడియం, ఫతేమైదాన్, కర్బలామైదాన్లలో బాణసంచా కాల్చబడింది. నగరంలోని ప్రభుత్వ భవనాలుకొన్ని, ప్రయివేటు భవనాలు కూడా దీపావళి నాటివలె శోభాయమానముగా అలంకరించ బడ్డాయి.

నగరంలో వివిధ ప్రాంతాలలో

మలక్‌పేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం జాతీయ పతాకావిష్కరణ చేశారు. శ్రీ యుతులు కె. చంద్రశేఖర్ ఎస్. కనకయ్య సయ్యద్ మహబూబ్ అలీ, శ్రీ మతి జయలక్ష్మి ఉత్సవ పాఠస్వీకారమునుగురించి ఉపన్యసించారు. తర్వాత మాస్టర్ జి. లక్ష్మణ్ రావు ఆధ్వర్యాన కబడ్డీ క్రీడాపోటీ నిర్వహించబడింది. కుమారిఎస్.లలితబృందం చే సాంస్కృతిక ప్రదర్శనాలు జరుపబడినవి. అనంతరం విద్యార్థులకు తీపి అందచేయబడింది.

శ్రీమతి రహమాన్స్ మాంటెస్సోరి పిల్లల గృహంలో రాష్ట్రసాంఘిక సంక్షేమశాఖా మంత్రిణి శ్రీ మతి మాసూమా బేగం జాతీయ జెండా నెగురవేయుటతో స్వాతంత్ర్య దినోత్సవవాలు అక్కడప్రారంభమయ్యాయి. ఈ సందర్భంలో జరిగిన సభలో ఆమె సభికులనుద్దేశించి ప్రసంగించారు.

హైదరాబాదు కేంద్రసహకారసంఘ సిబ్బంది కోఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజి విద్యార్థులు సంయుక్తంగా నిన్నసంఘ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నారు, యూనియన్ అధ్యక్షులు శ్రీసూధవఅన్వారి జండా ప్రతిష్ఠచేశారు.

తర్వాత ఆయన కోఆపరేటివ్ ప్రెస్ ఆవరణలోను, కోఆపరేటివ్ గవర్నమెంటు ఇన్స్యూరెన్సుసొసైటిలోను, కోఆపరేటివ్ సెంట్రల్ వేరిడింగ్ సొసైటీలోను జాతీయ పతాకాల నావిష్కరించారు.

లింగంపల్లిలోని కర్నాటక సాహిత్య మందిర్ లో నిన్న ఉదయంసంస్థ కార్యదర్శిజాతీయ జండానెగురవేశారు.

భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ కార్యాలయంలో నిన్న స్వతంత్రదినోత్సవం జరిగింది. ఉభయశాసన సభలకు చెందినకమ్యూనిస్టుపార్టీనాయకులు, సభ్యులు కార్యకర్తలు యీ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

నగరంలోని వివిధసంస్థలు విద్యాసంస్థలు యీ ఉత్సవాలను అత్యుత్సాహముగా జరుపుకొన్నాయి. పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు తినుబండారాలు పంచబడినవి. ఇంకా ఆటల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనాలు బాణసంచా, దీపాలంకరణ మొదలైనవి నిన్నటి ఉత్సవ కార్యక్రమాలలో నిర్వహించబడినవి.

గత రాత్రి హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రము నుంచి ముఖ్యమంత్రి శ్రీ రామోదరం సంజీవయ్యచేసిన ప్రసంగంలో దేశంలో ఐక్యత సామరస్యం సుస్థిరశాంతి, నెలకొనునట్లు కృషిచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రాగాటూల్స్ సంస్థ ఆవరణలో 14వ వార్షిక సాతంత్ర్యదినోత్సవాల సందర్భంలో సంస్థ మేనేజరు శ్రీ బి. వెంకట్రామన్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. తర్వాత జరిగినసభలో ఆయన జాతీయ ఐక్యత యొక్క ప్రాధాన్యతనుగురించి ఉపన్యసించారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పల్నంరాజు గాంధీభవన్ ఆవరణలోజాతీయజండా నెగురవేశారు.

గోలకొండ పత్రిక కార్యాలయంలో పత్రిక ఉద్యోగులు నిన్న ఉదయం స్వాతంత్ర్యదినోత్సవంజరుపుకొన్నారు కార్యాలయ ఆవరణలో గోలకొండ పత్రిక సంపాదకులు శ్రీ ఎన్.నరోత్తమరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తూ భారత దేశంస్వతంత్రమైనకొలది రోజులకే యీ పత్రికదినపత్రికగా అవతరించిందని, ఆ విధంగా యీ రెంటికి అవినాభావ సంబంధమేర్పడిందన్నారు. ద్వైవార పత్రికగావున్న సమయంలో పత్రిక ప్రజలను కర్తవ్యోన్ముఖులను చేయుటకు కృషిచేసిందని ఆ తర్వాత సాగిన ఉద్యమాలలో తన పాత్రను నిర్వహించిఅందరిమన్ననలందుకొన్నదని దీనికై దోహదం చేసిన సిబ్బందిని అవకాశాలు కల్పించిన పాలక వర్గాన్ని అభినందించారాయన. ఈ పత్రిక ఒక సంస్థగాకృషి చేస్తున్నదని ఇకముందు గూడ తన బాధ్యతను అవిధంగానేనిర్వహించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు సంపాదకవర్గము, సిబ్బంది తాము కార్యకర్తలమన్నభావంతోనే భవిష్యత్తులో కూడ తమ విధ్యుక్తధర్మాన్ని నిర్వహించి పత్రిక గౌరవ ప్రపత్తులను యినుమడింపచేయాలని శ్రీ నరోత్తమరెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం సహాయసంపాదకులు శ్రీ బాల్ రెడ్డి ప్రసంగించారు. అల్పాహారవిందుతో కార్యక్రమం ముగిసింది.

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో మేయర్ శ్రీ వేద ప్రకాశ్ దుసాజ్ పతాకావిష్కరణ చేశారు. ఉస్మానియావిశ్వవిద్యాలయావరణలో ఉపాధ్యక్షులు శ్రీ డి.ఎస్. రెడ్డి జాతీయ జండా ప్రతిష్ఠచేశారు. విద్యోదయ రాత్రి పాఠశాల ఆవరణలో శ్రీ మతి శామ్యూల్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. శ్రీ ఎస్.యం. జీలనీ హిమాయత్‌నగర్ లోని వివిధ ప్రాంతాలందు జాతీయ జండాలను ప్రతిష్ఠించారు. ముజిబుద్దీన్ ఫతేమైదానులోని క్రీడాకారుల సంక్షేమ సంస్థ కార్యాలయంలో పతాకావిష్కరణ చేశారు. స్విమ్మింగ్ అసోసియేషనులో శ్రీ ఎ. యం. రజ్వీ జండా ప్రతిష్ఠ చేశారు. హైకోర్టు ప్రెస్ ఆవరణలో శ్రీ పి. చెన్నకేశవరెడ్డి పతాకావిష్కరణ జరిపారు. సిబ్బంది సంఘం యాజమాన్యాన ఉత్సవం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో శ్రీ కె. వి. రావు ప్రార్థనలుచేశారు స్వాతంత్ర్య దినము విశిష్టతను గురించి శ్రీ చెన్నకేశవరెడ్డి ప్రసంగించారు. రాత్రి ముఖ్యమయిన పబ్లిక్ భవనాలకు దీపాలంకరణ చేయబడినది. రాంకోటిలోని మహిళా నవజీవన్ మండలిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిన్న జరిగాయి.

సంస్థ ఆవరణలో శ్రీ మతి లక్ష్మీదేవిదాగా నిన్న ఉదయం జాతీయ జెండానుఎగురవేశారు. తర్వాతసంగీత నృత్య, విచిత్రవేషధారణాది కార్యక్రమాలు, భజనమొదలైనవి జరిగాయి. ఈ కార్యక్రమాలలో సంస్థకు చెందిన బహుళార్థ సాధక పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు. పిల్లలకు తీపి పదార్థాలను బహూకరించిన తర్వాత జనగణమనగీతాలాపనతో ఉత్సవాలు ముగిశాయి.

"స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమునన్నిన్న సికింద్రాబాదు బట్టలవర్తకుల సంఘ భవనముపై సంఘాధ్యక్షులు శ్రీ సోమా వెంకటేశ్వర్రావు పతాకారోహణ చేశారు. పతాకోత్సవ సందర్భములో పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడింది. సంఘసభ్యులేగాక పలువురు ప్రముఖులుకూడ ఉత్సవములో పాల్గొని జయప్రదమొనరించిరి."

15వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భముగా నిన్న ఎగ్జిబిషన్ క్లబ్ లో ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి పతాకము నావిష్కరించారు. బాలికల పాలిటెక్నిక్ ఆధ్వర్యమున ఏర్పాటు చేయబడ్డ బహుమతి ప్రదానోత్సవానికికూడ ఆయన అధ్యక్షత వహించి విచిత్ర వేషధారణ, తదితర పోటీలలో నెగ్గినబాలికలకు బహుమతులను పంచారు.

రేవతివిద్యానికేతన్ (చిక్కడపల్లి) విద్యార్థులు, అధ్యాపకవర్గంస్వాతంత్ర్య దినోత్సవాన్ని కడువైభవంగా జరుపుకున్నారు. ఉత్సవానికి మాజీమంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. డా॥ దివాకర్ల వెంకటావధాని ప్రారంభించారు. ఉదయము శ్రీమతి వై. సీతాకుమారి ఝండా నెగురవేసింది. పిల్లలకామె మిఠాయి కూడ పంచింది. సాయంత్రము శ్రీ పి.తిమ్మారెడ్డి కిండర్‌గార్టన్ విభాగానికికూడ ప్రారంభోత్సవము జరిపారు. సాయంత్రపు సమావేశములో గాంధితత్వ ప్రచారక్ శ్రీ బాలసుందరంకూడ ఉపన్యసించారు. సభాధ్యక్షులు వివిధ పోటీలలో నెగ్గిన బాలబాలికలకు బహుమతి ప్రదానం చేశారు.

ఆంధ్ర విద్యాలయం (చిక్కడపల్లి)లో ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్ జనరల్ శ్రీ డి. వి నరసరాజు పతాకము నావిష్కరిస్తూ ఉపాధ్యాయులకు తగు వేతనములిచ్చి తృప్తిపరచనంతవరకు వారు శ్రద్ధగా బోధించుట జరుగదని కనుక వారికి తగువేతనాలివ్వాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. రాజమల్లారెడ్డి నరసరాజుగారికి స్వాగతం చెప్పారు. పతాక వందనోత్సవానంతరము బాలబాలికలకు మిఠాయి పంచబడింది.

మహిళా నవజీవన్ మండలిలో శ్రీమతి లక్ష్మీదేవి దాగా పతాకము నావిష్కరించింది. పాఠశాల బాలికలు సాయంత్ర వినోద కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు.

మొన్న మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ఎన్నుకోబడిన శ్రీ రామమూర్తి నాయుడు వారాయణగూడలోను, సికింద్రాబాదు డి. సి. సి. అధ్యక్షులు శ్రీ అప్పం విశ్వనాథరావు డి. సి. సి. కార్యాలయములోను, తెలంగాణ ప్రదేశ్ రివల్లికన్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎం. మల్కయ్య కుమ్మరగూడ (సికింద్రాబాదు)లోను, కుమారిమునీర్ ఫాతిమా నామల్గూడ (సికింద్రాబాదు) ప్రభుత్వ బాల

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4590.

హైదరాబాదు, ఆగస్టు 16	
బంగారము	144-25
అశోక్ చీపలు	141-50
సవరన్	95-00
వెండి 100 కు.	285-00
సిల్లర	2-87

12 వ సంయుక్త వారం!

బి. ఆర్. ఫిలిమ్స్:

కానూన్

అశోక్‌కుమార్ నందా మరియు రాజేంద్రకుమార్.

జమ్‌ఖుడ్

(ఎయిర్‌కండిషన్డు) హైద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30.

అజంతా

సికింద్రాబాద్.

ఆటలు: 6-30, 9-30.

మూవీస్ (ప్ర.)లిమిటెడ్ విడుదల.

రేపు 3-15 నుండి విడుదల

ఇంపైన సంగీతముతో వినోదమునిచ్చు చిత్రం

మిత్రా ప్రొడక్షన్సు:

బసంత్

తా: నూతన్, పద్మినీకపూర్, మినోముంతాజ్, ప్రాణ్, కామెడి, మురాద్, కక్కు, జానీవాకర్.

నిర్మాత, దర్శకుడు: బి. మిత్ర. సంగీతం: ఒ. పి. నయ్యర్.

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

—మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.

రేపు సా॥ 3-0 గం॥ కు బ్రహ్మాండమైన విడుదల

షా ఫిలిమ్స్

కష్టసుఖాలు

తా॥ శివాజీగణేశన్, యస్. వి. రంగారావు, బి. సరోజాదేవి, శాంతకుమారి, యం. యన్. రాజం, టి. ఆర్. రామచంద్రన్, పద్మిని, ప్రియదర్శిని నటించిన

నిర్మాత: కె. వి. ఆర్. చౌదరి దర్శకత్వం: శ్రీధర్

మ్యూజిక్: ఎ. యం, రాజా మాటలు: మహారథి

పాటలు: వేణుగోపాల్.

కమల్ చిత్రా లక్ష్మి

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 3-0, 6-30, 9-30 గం॥

—వాణి ఫిలిమ్స్ విడుదల.

ప్రమోషన్ విషయంలో ఆర్. టి. సి. ఉద్యోగుల అసంతృప్తి

హైదరాబాదు, ఆగస్టు 16

ఆర్. టి. సి. అకౌంట్సు, నిర్వహణ కార్యాలయాలకు చెందిన క్లరికల్ సిబ్బంది సమావేశము ఆగస్టు 14 న ముషీరాబాద్‌లో సంఘ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎల్. అంజయ్య అధ్యక్షతన జరిగింది.

సంఘ నగర శాఖ కార్యదర్శి శ్రీ పి. రాంమోహన్‌రావు సమావేశములో మాట్లాడుచూ పని చేయుచున్నవారిని ప్రమోట్ చేయుటకు బదులుఅకౌంటెంట్లనునియమిస్తున్నందుకు తీవ్ర నిరసన తెలియజేశాడు ఆర్. టి. సి లో అనుభవము గలవారున్నప్పటికీ సచివాలయానికి చెందిన యు. డి. సి లకు ప్రాధాన్యమివ్వబడుచున్నది. నిర్వాహకుల యీ ప్రవర్తన వల్ల సిబ్బందిలో అసంతృప్తి బయలు దేరిందని ఆయన చెప్పారు.

శ్రీ అంజయ్యతమ అధ్యక్షోపన్యాసములో ఉద్యోగుల కోర్కెల యెడ కార్పొరేషన్ అధికారులు అనుసరిస్తున్న విధానము కార్పొరేషన్‌కు కాని, ఉద్యోగులకు కాని ప్రయోజనకరముగాలేదని విమర్శించారు.

కర్నల్ భట్టాచార్య కేసు

న్యూఢిల్లీ, ఆగస్టు 16

గూఢచారి నేరంపై ప్రస్తుతం పాకిస్తాన్ ప్రభుత్వ విచారణలో ఉన్న కర్నల్ భట్టాచార్యజీ న్యాయరీత్యా డిఫెన్స్‌కు భారత ప్రభుత్వం పూనుకోవడం అంతసమంజసం కాదేమోనని ఆ విధంగా చేయడంవల్ల పాకిస్తాన్‌కు ఆతన్ని విచారించే హక్కుకలదని మనం అంగీకరించనటుల కాగలదని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.



ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సైనిక వందనాన్ని స్వీకరిస్తున్న దృశ్యం.

పతాక ప్రతిష్ఠ

(మూడవ పేజి తరువాయి)

భారతదేశం అంతరంగికంగా, అంతర్జాతీయంగా ఎన్నో సమస్యలను ధైర్యంతో ఎదుర్కొంటూ ప్రపంచ దేశాలకి మార్గదర్శకత్వం చేయగలిగిన అర్హతను గడించినందుకు మనం గర్వపడాలని అన్నారు.

పాఠశాల విద్యార్థినీ సంఘం తరపున వెంకట్రామా అండ్ కో వారి తరపున బాలికలకు మిఠాయిలు పంచబడింది.

శ్రీమతి పి సరస్వతిగారి వందన సమర్పణతో పతాకోత్సవకార్యక్రమం ముగిసింది.

రాజా బహద్దుర్ వెంకట్రామారెడ్డి మహిళాశాలలో శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారిఐండావందనం జరిపింది. ప్రిన్సిపాల్ కుమారి ఇందిర స్వాగతం చెప్పింది. భారత దేశము వివిధ రంగాలలో పురోగమిస్తున్నదని, స్త్రీల హక్కులు పరిరక్షింప బడినాయని, కనుక స్త్రీలు జాతి నిర్మాణ కార్యక్రమాలలో వెనుకవడ రాదని శ్రీమతి సీతాకుమారి తమ ఉపన్యాసములో కోరింది. శ్రీమతి శారద ధన్యవాదాలర్పించింది.

ఫతేమైదాన్‌లో రహీమ్ ఫుట్‌బాల్ శిక్షణా పాఠశాల ఆధ్వర్యమున స్వాతంత్ర్య దినవనం జరుపబడినది. శ్రీ మక్‌దూం మొహియొద్దీన్ ఎమ్. ఎల్. సి. పతాకమువావిష్కరించారు.

నల్లకుంట శంకరాలయ సమీప చౌరాస్తాలో మున్సిపల్ కార్పొరేటర్ శ్రీ ఎస్. యాదగిరి జండా వందనము జరిపారు. న్యాయమూర్తి శ్రీ హెచ్. అయ్యర్, శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం గారలు కూడ ఈ ఉత్సవములో పాల్గొన్నారు.

హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలోని అన్ని కార్మిక ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవం కడు ఉత్సాహంతో జరుపబడింది. గుడిసెలలో నివసించువారు, యితర ట్రేడ్ యూనియన్ కార్యకర్తలుకూడ ఈవిషయింలో వెనుకబడలేదు. జంట నగరాలలో దాదాపు 70 కేంద్రాలలో కార్మిక నాయకులు శ్రీయుతులు జి. వెంకటస్వామి, ఎమ్. ఏ. రషీద్, జి. సంజీవరెడ్డి, టి. అంజయ్య జండావందనం జరిపారు.

ఆజంపురా జాతీయ హాట్స్‌యూనియన్ ఆధ్వర్యాన సంఘ కార్యదర్శి శ్రీ కె.ఎమ్. ఖాన్ పతాకావిష్కరణ గావించారు. జి. వెంకటస్వామి ఉత్సవానికధ్యక్షతవహించారు బుదాలపాహాట్స్ కాలనీలో ఒక గొప్ప బహిరంగసభ జరిగింది. శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షతన సర్ఫ్‌ఖాస్ ఉద్యోగుల సంఘానికి చెందిన 5 వేల మహమ్మదీయ స్త్రీలు మురళీధర్ బాగ్‌లో సమావేశమై స్వతంత్ర భారతాభివృద్ధికై ప్రార్థించారు. ఆంధ్రప్రదేశ్ యువక సంఘమ సంస్థ కార్యాలయములో శ్రీ కె ఎమ్ ఖాన్ జండా నెగురవేశారు.

అసఫ్‌నగర్, మల్లేపల్లి ఆగాపూరా, హబీబ్‌నగర్, తదితరచోట్ల నేషనలిస్టు కాశ్మీర్ ఫ్రంట్ కార్యదర్శి శ్రీ ఎమ్ ఎమ్. హాషిమ్ పతాకారోహణ జరిపారు. నెహ్రూనగర్ సి. ఐ. బి. కిరాయదారుల సంఘ అధ్యర్యమున యేర్పాటుచేసినపోటీలో నెగ్గినపిల్లలకు శ్రీ టి. అంజయ్య బహుమతి ప్రదానం చేశారు.

వరంగల్‌లో

నిన్నయిక్కడ జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో నిర్వహించబడ్డ కార్యక్రమాలందు జోరున వర్షం కురుస్తున్నప్పటికీ వేలాదిపౌరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉదయం ప్రభాత ఫేరీలు జరిపారు. వివిధ సంస్థలకు చెందిన అన్నిశవవాలపై ప్రభుత్వకార్యాలయాలపై త్రివర్ణపతాకాలు యెగురవేయబడ్డాయి. జిల్లా కలెక్టరు జనాబ్ మొహమ్మద్ అలీ షబీర్ జాతీయ జండా ప్రతిష్ఠచేసి వందన స్వీకారం చేశారు. జిల్లా కాంగ్రెసు కార్యాలయముపై సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి కె. కనక రత్నమ్మ త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. ఆస్పత్రిలోని రోగులకు రెడ్‌క్రాస్ ఐ.ఎన్.ఎస్.డబ్ల్యు సంస్థలకు చెందిన ప్రముఖులు పండ్లు పంచిపెట్టారు. పిల్లలకు మిఠాయి యివ్వబడినది. వరంగల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యాన బీదలకు అన్నదానం జరిగింది. క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినవి. బాణ సంచాలుట్టు దీపాలంకరణ మొదలైనవి జరిగాయి.

నెల్లూరులో

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో నిన్న యిక్కడి ముఖ్య కార్యాలయాలలో జాతీయజండా యెగురవేయబడ్డాయి. జిల్లా కలెక్టర్ పోలీసు పరేడు గ్రౌండ్లలో జండా ప్రతిష్ఠచేసి వందన స్వీకారము చేశారు. ఈ కార్యక్రమానికి ఉన్నతాధికారులు అనధికారులు, స్కూలు విద్యార్థులు హాజరయినారు. కాలూకాఫీ నులో 2 వేల మంది బీదలకు అన్నదానము జరిగింది. జిల్లా కలెక్టర్ గురు కాసిల్లారకు, నెల్లూరు మున్సిపల్ కమీషనర్‌కు జనాభా లెక్కల సేకరణ సందర్భములో నెల్లూరులో సహకరించి చేసిన కృషికి గుర్తింపు చిహ్నంగా 6 గురికి తెల్లకంచు పతకాలను బహూకరించారు. తయ ఆస్పత్రి రోగులకు తినుబండారాలు పంచబడినవి. కోవూరు గ్రామములో జరిగిన ఉత్సవాలలో ప్రజలతో పాటు గ్రామాధికారులు పాల్గొని జాతీయ జండా నెగురవేసి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌కు సంపూర్ణమైన ఆరోగ్యము కలగాలని భగవత్ప్రార్థనలు చేశారు.

యల్లారెడ్డి

యల్లారెడ్డి తాలూకా మునిసిపల్ కార్యాలయంలో శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి జాతీయపతాకాన్నావిష్కరించింది. ఈ సందర్భమున ఆమె జండా ప్రాముఖ్యమును వివరిస్తూ అందరూ దానిని గౌరవించాలని కోరింది. "మంత్రులు విధానాలను రూపొందిస్తారు. కాని వాటి నమలు పరచేది ప్రభుత్వోద్యోగులు" అని ప్రభుత్వోద్యోగులను గూర్చి మాట్లాడుచు ఆమెఅన్నది. తాలూకా వివిధ గ్రామాలకు చెందిన హరిజనులు, ఇతర వెనుకబడిన కులాలకు చెందిన రాయబార వర్గాలు రి శ్రీమతి సదాలక్ష్మిని కలిసి తమ కష్టనిష్ఠురాలను తెలియ జేసుకొన్నాయి. స్థానిక పాఠశాలలన్నిటిలో కూడ స్వాతంత్ర్య దినోత్సవం వైభవోపేతముగా జరుపబడింది.

సిద్దిపేట ఎలక్ట్రికల్ సూపర్‌వైజరు దురాగతాలు

సిద్దిపేట, ఆగస్టు 16

స్థానిక ఎలెక్ట్రికల్ సూపర్‌వైజర్ శ్రీ రామచంద్రిన్ దురాగతాలు, అసభ్య ప్రవర్తన, లంచగొండితనము అనుదినము క్రుతిమించి రాగానపడుచున్నవి. తమ బావులకు కరెంటు సరఫరా చేయుటకు స్తంభము పడగానే, అంతవరకు వుండిన ఆయిల్ ఇంజన్లను మోట పశువులను అమ్ముకొన్ని ఎలెక్ట్రిక్ మోటారుపంపుసెట్లు తెచ్చుకొన్నవారికి, అడిగినంత లంచం యివ్వని కారణముగా యిప్పటికి ఎనిమిది మానములయినా కరెంటు యివ్వకపోవుట; లంచమిచ్చిన వారికి వెంటనే యిచ్చుట, ఇది యేమి అన్యాయమని అడిగిన దురుసుమాటలాడుట ఆయనకు పరిపాటైంది. లోగా అనేక పర్యాయాలు సూపర్‌వైజర్‌పై మిశాయత్ దరఖాస్తులు పలువురు రైతులు పై అధికార్లకు పంపుకొన్నప్పటికీ అతనిపై యెట్టి చర్య గైకొనబడకపోవుటచే ప్రజలలో అసహనము, అశాంతి, రైన్యము ప్రబలుటచూసి తాలూకా కాంగ్రెస్ కార్యకర్తలు ఆతనిపై జరుపబడిన ఆరోపణల గూర్చి విచారణ జరిపించవలసివదిగా కోరుతూ ఒక వినతి పత్రాన్ని యీ మానము రవ తేదీన ఎలెక్ట్రికల్ చీఫ్ ఇంజనీయర్‌కు, సూపరింటెండెంటు ఇంజనీయరుకు సమర్పించారు.

తత్ఫలితముగా మొన్న విచారణ జరుపుటకయి అసిస్టెంటు ఇంజనీయర్ శ్రీ శేషాచలపతిరావుగారు సిద్దిపేటకు వచ్చినప్పుడు మిశాయత్ దార్లలో ప్రముఖుడయిన తాలూకా కాంగ్రెసు కార్యకర్త, ఇరుకోడు గ్రామ సర్‌పంచ్ శ్రీ మల్లారెడ్డి సమక్షంలో దాదాపు 30 మంది తమ తమ కష్టనష్టాలను శ్రీ రావుగారికి విన్నవించుకొన్నారు. అట్టివారిలో మిరుదొడ్డి, పుల్లూరు గ్రామాల సర్‌పంచ్‌లు కూడ కలరు.

విద్యుత్‌శాఖ అధికారులు ఈ సారయినా తమ మొరను ఆలకించి వెంటనే విచారణ జరిపించినందులకు కొందరు రైతులు సంతోషాన్ని వెలుబుచ్చినా యింకా అసంతృప్తినే కలిగియున్నారు. ప్రభుత్వము యీ విషయములో గట్టి చర్యలు తీసికోవాలని వారు కోరుచున్నారు.

(మా. వి)

గోవాజాతీయవాదులపై పోర్చుగీసు అధికారుల నూతన దమనచర్యలు

భారత ప్రభుత్వ విధానం మార్చుకోవలసి రావచ్చునని శ్రీమతి వయొలెట్ ఆల్వా

బెల్గాం, ఆగస్టు 16

గోవాలో జాతీయవాదుల్నిఅణచడానికయి యింతవరకు మితవాదులుగా పోర్చుగీసు ప్రభుత్వం భావిస్తూ వచ్చిన గోవా జాతీయవాద డిటెన్యూల పైనవే యిప్పుడు పోర్చుగీసు అధికారులు దేశద్రోహనేరాలు మోపుతున్నారని తెలియ వచ్చింది.

పోర్చుగీసు కాలనీ గోవాలో కొత్తగా దమననీతి అమలుపరచబడుతున్నదని పోర్చుగీసు అధికారులు కలుకుగా ప్రవర్తించడం ప్రారంభించారని జాతీయవాద వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇలా దేశద్రోహనేరం మోపబడిన వారిలో ముగ్గురు ప్రముఖ గోవా జాతీయవాద డిటెన్యూలు ఉన్నారు. వారు: శ్రీపురుషోత్తమల్ కోడ్కర్, శ్రీ గోపాల శామత్, శ్రీ పాండురంగ మూల్గోంకర్. వీరు ఒకనెల రోజులక్రితమే అరెస్టయ్యారు.

శ్రీ కాకోడ్కర్ మాత్రం 1947 లోనే జైలు శిక్షకు గురయ్యారు. ఆయనను లిస్బన్‌కు పంపి తిరిగి 1959 లో రప్పించారు. మిగిలిన ఇద్దర్ని 1954లో శిక్షించి 1959లో పెరోల్‌పై విడుదల చేశారు.

పోర్చుగీసు భారతీయ లంకలలో రాజకీయ కార్యకర్తలనే అనుమానంపై పోర్చుగీసు ప్రభుత్వం హత్యలకు దిగితేమాత్రం పోర్చుగీసు ప్రభుత్వం పట్ల ఇండియా విధానం మార్చుకోవల్సి రాగలదని నిన్న లోకసభలో శ్రీమతి వయొలెట్ ఆల్వా(డిప్యూటీ హోం మంత్రిణి) ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు. గోవాలోని జాతీయోద్యమం గురించి సమాచారము లాగాలని పోలీసులుకావించిన గాయాలతో యూస్‌బియో విగాస్ అనే ఖయిదీ జైలులోనే మరణించిన విషయమై ప్రస్తావిస్తూ శ్రీమతి ఆల్వా యీవిషయం అన్నారు.

సైగాన్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16

సైగాన్‌లోని భారతీయులు నిన్న భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. సైగాన్‌లోని ఆక్టింగ్ కాన్సల్ జనరల్ శ్రీ ఎస్. పి. సేథి జాతీయపతాకాన్ని ఎగురవేశారు. సైగాన్‌లో నివసిస్తున్న 400 మంది భారతీయులు హాజరైన స్వాతంత్ర్య దినోత్సవ సమావేశంలో ఆయన భారత ఉపరాష్ట్రపతి సందేశాన్ని చదివి వినిపించారు.

సైగాన్‌లోని వివిధ భారతీయ సంఘాలు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు తిరిగి స్వస్థత చేకూరినందుకు తమ సంతోషాన్ని తెలియ పరుస్తూ వారికి పూర్ణాయురారోగ్యాలు చేకూరాలని కోరుతూ తీర్మానాలు చేశాయి.

(1 వ పేజి తరువాయి)

కెన్యా జాతీయ నాయకుడు జోమోకెన్యాటా విడుదలైనందుకు ప్రధాని శ్రీ నెహ్రూ హర్షం ప్రకటించారు. జోమోకెన్యాటా విడుదల ద్వారా కెన్యాలోని ప్రజాశక్తులన్నీ ఐక్యమై కెన్యా స్వాతంత్ర్య సాధనకు మార్గం సుకరంకాగలదని తానాశిస్తున్నానని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఇండోపాక్ సంబంధాలు

ఆయన తనప్రసంగంలో ఇండియా-పాకిస్తాన్ సంబంధాల్ని కూడా ప్రస్తావించారు. ఇండియాపట్ల పాకిస్తాన్ పాలకుల మనస్తత్వం పూర్తి విద్వేషం, అనమానం, అసూయలతో కూడుకొని ఉందని శ్రీ నెహ్రూ అన్నారు. అసలు ఎన్ని కల వ్యవహారాని కేమాత్రం పూనుకొనని ఒక దేశం కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరిపించాలని ప్రకటనలు చేస్తున్నదంటే తనకు మహాశ్చర్యంగా ఉంటున్నదనికూడా అనన్నారు. ఇండియా పాకిస్తాన్లలో జరిగిన అభ్యున్నతిని గురించి ఆయన చారిత్రక పర్యాలోకన కావించారు. ఆర్థికాభ్యున్నతికోసం ఇండియా శాంతత్రయపడుతుంటే ఇండియాపట్ల అసూయాద్వేషాలతో పాకిస్తాన్ పతమతమౌతున్నదన్నారు. తత్ఫలితంగా పాకిస్తాన్‌లో జాతీయబీజాలే నాటబడలేదని నెహ్రూ అన్నారు.

ఫరాకా బరాజ్ నిర్మాణంద్వారా తూర్పుపాకిస్తాన్ ప్రజలకు ఇండియా అన్యాయం చేస్తూన్నదని విదేశాలలో పాకిస్తాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నేడు నెహ్రూ ఖండించారు. తూర్పు పాకిస్తాన్ ప్రయోజనాలకు ఏమాత్రం భంగం కలుగజేయరాదనే దృక్పథంతోనే ఫరాకాబరాజ్ నిర్మాణాన్ని భారత ప్రభుత్వం చేపడుతున్నదని ఆయన ప్రకటించారు.

మంగోలియా స్వాతంత్ర్య దినోత్సవాలకు హాజరై తిరిగివస్తూ భారత విదేశాంగ వ్యవహారాలశాఖ ఉన్నత కార్యదర్శి పెకింగ్‌లో ఆగి చైనా నాయకులతో జరిపిన చర్చలుఫలితాల నివ్వలేదని కూడా ఆయన చెప్పారు.

ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణం మంగోలియాకు కల్పించబడాలని నెహ్రూ అన్నారు. మొదట్లోమంగోలియాసభ్యత్వానికి అనుకూలముగాఉన్న అమెరికా విమ్మట ఫార్మోజా పీటోచేస్తుందన్న భయముతో తన విధానాన్ని మార్చుకోడంవల్ల శ్రీ నెహ్రూ ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

పాకిస్తాన్‌కు అమెరికాఇస్తున్న సైనిక సహాయాన్ని గురించి మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ అమెరికా ప్రభుత్వం ఇండియాపట్ల ఎంత స్నేహ సామన్యాలుచూపుతున్నప్పటికీ పాకిస్తాన్‌కు యిస్తున్న సైనికసహాయంఇండియాకు వ్యతిరేకంగా వినియోగము కాదని అమెరికా ఎంతగా హామీయిస్తున్నప్పటికీ అసహాయం విషయం ఇండియాకు ఆందోళనకరంగానే ఉన్నదని అన్నారు.

తటస్థ రాజ్యాల సమావేశం

బెల్‌గ్రేడ్‌లో సెప్టెంబరు 1 న జరిగే తటస్థ రాజ్యాల శిఖరాగ్రసమావేశంలో పాల్గొనే దేశాలు తాము మరో మూడవకూటమిగా తయారు కావాలని తాను భావించడములేదని శ్రీ నెహ్రూ అన్నారు. మూడవ కూటమిగా భావించబడే ప్రకటనలు గాని చర్యలుగాని చేయరాదనిఆయన అన్నారు. ఆయా దేశాలమధ్యగల వివాదాల్ని కూడా బెల్‌గ్రేడ్ సమావేశము చర్చించదని ఆయన వెల్లడించారు.

3 విద్యుచ్ఛక్తి పథకాలకు యు.ఎస్. ఋణసహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 16

రు. 30 కోట్ల (69.9 మిలియన్ డాలర్లు) మేరకు భారత దేశంలో మూడు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణానికి యునైటెడ్ స్టేట్సుతో నేడు ఒప్పందాలు జరిగాయి.

మైసూర్‌లోని సరావతి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, మధ్యప్రదేశ్‌లోని అమ్లాయ్, ఒరిస్సాలోని తల్చర్ వద్ద రెండు థర్మల్ పవర్ స్టేషన్‌లకు ఈ సహాయం ఇవ్వబడుతున్నది. ఇవన్నీ 750 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలవు. ఈవిద్యుచ్ఛక్తి పథకాల విదేశీ మారక ద్రవ్యం అవసరాల మేరకు యు. ఎస్. అభివృద్ధి ఋణంనుండి పై రు. 30 కోట్ల అప్పు ఇవ్వబడుతున్నది.

పంచదార చెరుకు పరిశోధనా కృషి సమీక్ష

ఉపసంఘం నియామకం

కొల్హాపూర్, ఆగస్టు 16

పంచదార చెరుకు పరిశోధనా రంగంలో యింతవరకూ జరిగినకృషిని సమీక్షించడానికి దేశంలోని భవిష్యత్ అవసరాలను మదింపు చేయడానికి, అందుకవసరమైన సౌకర్యాలను సూచించడానికి మొన్న ఇక్కడ సమావేశమైన భారత కేంద్ర చెరుకుసంఘం ప్రత్యేక సమావేశం ఒక ఉపసంఘాన్ని నెలకొల్పారు. కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎల్. జి. రాజ్‌వాడి ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు ఆ ఉపసంఘం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లోగా తమ పనిని పూర్తి చేయాలనీ, రాష్ట్రాలు తమ పరిశోధనా పథకాలను పునర్వ్యవస్థీకరించుకోడానికి వీలుంటుందని, ప్రస్తుత ప్రతిపాదికపై 1962 మార్చి ఆఖరు వరకూ రాష్ట్రాల పథకాలకూ, కేంద్ర చెరుకు పరిశోధనా పథకాలకూ ఆర్థిక సహాయం కొనసాగించాలని నిర్ణయించారు.

నాణ్యాన్నిబట్టి చెరుకు ధరను నిర్ణయించ తలపెట్టినందున నాణ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని కూడా సూచించారు.

జ్యోతిర్వేద సంపత్

హైద్రాబాద్, ఆగస్టు 16

మైలారుగడ్డలోనిజ్యోతిర్వేదసంపత్ కార్యాలయమున నేడు అత్యంత వైభవోపేతముగా శ్రీమదాచార్య రమునాథ చక్రవర్తిగారి అధ్యక్షతనవశాఖ వందన మహోత్సవము జరిగినది. విద్యార్థులు జాతీయ గీతమునుపాడిరి. సభలో పలువురు జ్యోతిశ్శాస్త్రప్రముఖులుపన్యసించిరి. పండితులు తమ ఉపన్యాసములలో ఈసంవత్సరము పుష్యబహుళ అమావాస్య (బి॥ 30) లు ఆదివారము రోజున ఏర్పడే అష్టగ్రహ కూటమివలన గలుగు ప్రపంచోపద్రవారిష్ట యోగములు కర్మభూమియగు భారతదేశములో పశ్చిమస్థాన యోగబలమువలన తొలగి భారత ప్రభుత్వము శాంతిభద్రతలకు పట్టుగొమ్మలై వెలుగొందునని నుడివిరి. భారతీయులెల్ల రీవిషయమున శాంతి కాములై అధిక శ్రద్ధవహించి వారి వారి ధర్మకర్మలను నెరవేర్చుతూ భారతదేశ గౌరవ ప్రతిష్ఠలను, గాంధి మహాత్ముని శాంతివచన ప్రభావమును ఇనుమడింప జేయగలందులకు కృషి జేయవలసియున్నదని విజ్ఞప్తి జేసిరి. కార్యదర్శి కృతజ్ఞతతో సభ ముగిసినది.

శివదత్తరాయ ఉన్నతపాఠశాల విద్యార్థుల శ్రమదానం

హైద్రాబాద్, ఆగస్టు 16

శివదత్తరాయ ఉన్నత పాఠశాల (లాడ్‌బజార్, చార్‌మినార్) పారిశుధ్యక సేవావిభాగానికి చెందిన 80మంది బాలురు, 25 గురు బాలికలు గత శుక్ర, శనివారాలలో పాఠశాల ఆవరణను పరిశుద్ధి చేయుటలోను, క్రీడాస్థలిని యేర్పాటు చేసుకొనుటలోను నిమగ్నులయినారు. పనిభారము, పరస్పర సహాయముతో పని చేయు ఆసక్తిని విద్యార్థులలో కలిగించుటకుదోహపడిన కార్యక్రమంతో యిదిఒకటి. ఈ సాంఘిక సేవలో శ్రీయుతులు కర్నల్. శేఖర్‌సింగ్, పి. నిమ్. రెడ్డి విద్యార్థులకు పాల్గొనిరి.

ద్వాదశ జ్యోతిర్లింగ పురాణ మహాభారత ప్రవచనం

కైసా, ఆగస్టు 16

ఆదిలాబాదు జిల్లా ముథోల్ తాలూకా కైసాలో అష్టగ్రహ కూటారిష్ట శాంతి లోకకల్యాణార్థం శ్రీ గురుమూర్తి నిర్మలశంకరశాస్త్రి ఆధ్వర్యులవారు జులై 27వతేదీమండి ఈనెల 24వరకు ద్వాదశ జ్యోతిర్లింగ పురాణ మహాభారతముల ప్రవచనము లక్షబిల్వార్చన మహారుద్రాభిషేకము లింగార్చన కార్యక్రమములు నిర్వర్తిస్తున్నారు. తుదిరోజు అన్నదానము జరుపబడుతుంది.

వరదబాధితులకు

శక్తి వంచనలేకుండా సహాయం చేయండి

ప్రధాని

జాతీయ సహాయక నిధికి

విరివిగా విరాళాలివ్వండి.

మీ విరాళాలను: కార్యదర్శి, ప్రధాని జాతీయ సహాయకనిధి, ప్రధాన మంత్రి సెక్రటేరియట్, సౌత్ బ్లాక్, న్యూఢిల్లీ అనే చిరునామాకు పంపించండి. మీరు పంపే చెక్కులమీద "ప్రధాని జాతీయ సహాయక నిధికి చెల్లించ వలెను" అని వ్రాయండి.

Edited Printed and Published by N. NarothamReddy M. A for the Golkonda Publication Ltd at the Golkonda Printing Press, Hyderabad A. P.